

పెన్ పవర్



తెలంగాణ రౌండప్

మియాపూర్ తీర్పుతో..!
బహదూర్‌పల్లి 227లో గుబులు..!

- ప్రభుత్వ భూమిని గెలవడానికి కోర్టు ఖర్చుల పేరుతో.. ప్రభుత్వ భూములే విక్రయిస్తున్న వైనం..?
- 2024 జనవరి 8న బొడ్డు రవిశంకర్ అక్రమ రిజిస్ట్రేషన్లు, నేటికీ రద్దు చేయని రెవెన్యూ యంత్రాంగం..?
- అధికారుల మౌనంపై అనుమానాలు..! అంతకుముందే 2022-23 ధరణి రిజిస్ట్రేషన్ల రద్దు కూడా పెండింగ్‌లోనే..
- మియాపూర్ జాగీర్ భూములపై సుప్రీంకోర్టు తీర్పుతో బహదూర్‌పల్లి సాయినాథ్ సొసైటీ సభ్యుల్లో ఆందోళన..
- సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూముల అసలు హక్కులపై నీలినీడలు..! 1965 డాక్యుమెంట్‌కు లింకు పత్రాలేవి..?
- కేసు హైకోర్టు పరిధిలో ఉండగానే 2024 జనవరి 8న రిజిస్ట్రేషన్లు ఏ ప్రాతిపదికన జరిగాయి..?
- అధికారుల నిర్లక్ష్యమా..? పరోక్ష సహకారమా..? ఉన్నతాధికారుల జోక్యానికి పలువురి డిమాండ్..!
- 2022-23లో 'నోషనల్ ఖాతా'ను అడ్డు పెట్టుకుని 227 సర్కారీ పోరంబోకు భూమిలో ధరణి రిజిస్ట్రేషన్లు..
- అక్రమ ధరణి రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో చక్రం తిప్పిందే కలెక్టర్‌లుగా ఆరోపణలు వినిపిస్తుండగా..?
- ధరణిలో పరిపాలనా వ్యవహారల కోసం ఏర్పాటు చేసిన 'నోషనల్ ఖాతా'తో హైకోర్టును ధిక్కరించి రిజిస్ట్రేషన్లు..?
- బడాబాబులకు కట్టబెట్టేందుకు చక్రం తిప్పిన అవినీతి అధికారుల ప్రమేయంపై వెల్లువెత్తుతున్న ప్రశ్నలు..

జాగీర్దారుకు అనుభవ హక్కులే కానీ.. విక్రయించే అధికారం లేదని గ్రహించారు కాబోలు..?

- 1950 పహాణీల్లోనూ సర్కారీ పోరంబోకు భూమిగా బహదూర్‌పల్లి సర్వే నెం.227 నమోదు..?
- వాట్సప్ గ్రూపులో చక్కర్లు కొడుతున్న 227లో కీలక సభ్యుని మెస్సేజ్.. సొసైటీ సభ్యుల్లో ఆందోళన..?
- డబ్బులు ఖర్చు పెట్టి అయినా ప్రభుత్వ భూమిని దక్కించుకోవాలని మెస్సేజ్‌లో సూచనలు..
- ఆసక్తి ఉన్నవారు ముందుకు రావాలని, ఆ మాజీ అధ్యక్షుడి విజ్ఞప్తితో 227 వ్యవహారం తేటతెల్లం..?
- సర్వే నంబర్ 227 ప్రభుత్వ భూముల విక్రయాలపై కబ్జాదారుల కాసుల వేట..?

-4లో



మియాపూర్ సర్వే నెంబర్ 100, 101 జాగీర్‌దారుల భూముల 550 ఎకరాలపై వెలువడిన సుప్రీంకోర్టు తీర్పుతో..! బహదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిలో ఉన్న వ్యక్తుల్లో గుబులు మొదలైంది.. మియాపూర్, బహదూర్‌పల్లితో పాటు కర్ణాటకలోని మరో రెండు గ్రామాల్లో జాగీర్దారుకు భూములున్నాయన్న ప్రస్తావన.. జాగీర్దారుకు అనుభవ హక్కులే తప్ప విక్రయాధికారాలు లేవన్న వాదన.. 1950 నుంచి పాత పహాణీల్లో సర్కారీ, పోరంబోకుగా నమోదైన భూముల వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మరోవైపు హైకోర్టు పరిధిలో ఉన్న 227 సర్కారీ పోరంబోకు భూములను కోర్టు ఖర్చుల పేరుతో విక్రయించి, 2024 జనవరి 8న అక్రమ రిజిస్ట్రేషన్లు, ఇప్పుడు కలకలం రేపుతున్నాయి.. సాయినాథ్ సొసైటీ అధ్యక్షుడు బొడ్డు రవిశంకర్ పాత్రపై ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.. రిజిస్ట్రేషన్ల వ్యవహారంలో రెవెన్యూ యంత్రాంగం నుంచి స్పష్టమైన చర్యలు కనిపించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.. మియాపూర్‌లో ప్రభుత్వ భూములుగా తీర్పు వెలువడిన నేపథ్యంలో తమ భూములుగా భావిస్తున్న 227 సబ్ డివిజన్ భూముల హక్కులపై స్పష్టతకు వచ్చారని తెలుస్తోంది.. సమష్టి పోరాటానికి సిద్ధం కావాలని ఆ మాజీ అధ్యక్షుడి మెస్సేజ్ సూచిస్తుండగ.. ప్రభుత్వ భూముల పరిరక్షణ బాధ్యతను అధికారులు విస్మరిస్తున్నారా..? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 22:

అక్రమ 'బోర్‌వెల్'పై రెవెన్యూ కొరడా..!

బోరు బండి 'సీజ్'..!



- కుత్బుల్లాపూర్ తహశీల్దార్ ఆదేశాలతో, అప్రమత్తమైన ఆర్ఐ ఖలీమ్, పోలీసులకు సమాచారం..
- మహదేవపురంలో అనుమతులు లేకుండా బోరు వేస్తుండగా తహశీల్దార్‌కు సమాచారం..
- బోరు బండిని సీజ్ చేసిన పోలీసులు.. ఎమ్మార్వో కార్యాలయం ప్రాంగణంలో బోరు బండి..
- సోమవారం ప్లాటు యజమానులు, బోరు బండి నిర్వాహకులపై కేసులకు అవకాశం..!
- మహదేవపురంలో అనుమతులు లేకుండా బోరు తవ్వకానికి ప్రయత్నం..
- స్థానికుల ఫిర్యాదుతో స్పందించిన కుత్బుల్లాపూర్ తహశీల్దార్ భైరెడ్డి రాజేష్..
- ఆర్ఐ ఖలీమ్ సమాచారంతో రంగంలోకి దిగిన జగద్గిరిగుట్ట పోలీసులు..
- అనుమతులు లేకుండా బోర్లు వేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తహశీల్దార్ హెచ్చరిక..

-7 లో

కరప్షన్ 'టీమ్' కనుసన్నల్లో..?

అక్రమ నిర్మాణాల పర్వం..!

- గాగిల్లాపూర్ భూదాన్ భూముల్లో అయినా..! 214 ప్రభుత్వ భూములైనా..!
- దుండిగల్‌లోనూ 'ల్యాండ్ పూలింగ్' చేపట్టిన స్థలాల్లో అక్రమ నిర్మాణాల పరంపర..?
- బెల్లంకొట్టిన రాయిలా,అలంకార ప్రాయంగా దుండిగల్ తహశీల్దార్, మౌనానికి సంకేతం..?
- చెప్పుకోవడానికో సాకులు (ఉదా:పాతపట్టాలు) ఉంటేచాలు.. అక్రమార్జనకు మార్గం సుగమం అయినట్టే..!



-5 లో

మియాపూర్ తీర్పుతో..! బహదూర్‌పల్లి 227లో గుబులు..!





Government of Telangana

Statement of Encumbrance on Property (EC)

Transation Status Survey Number 227/ఆ/1/1/1/1/1/1/1/2 : Survey No/ Sub-division no is marked Prohibited for transaction. Please visit https://registration.telangana.gov.in/openProhibitedProperties.html. To get it deleted , Pl apply to Collector in TM 15 module of Dharani portal i.e. Application for grievance relating to land in prohibited property list. .

Statement of Encumbrance on Agricultural land with Survey number 227/ఆ/1/1/1/1/1/1/1/2 in village of Bahadurpalle Mandal of Gandimaisamma Dundigal District Medchal-Malkajigiri .

S. No.	Description of property (Survey number, Extent, PPB number)	Transaction date	Name of parties Executants (Ex)/ Claimant (CL)	Nature of Deed/ Transaction ID/ Original Survey No/ Original Extent/ Transacted extent/ Market Value	Tahsildar office/ Document Number/year
1	Pattadar Name :డాక్టర్ రీడ్డీస్ బయు సైన్సెస్ లిమిటెడ్ Khata No : 60291 Survey No : 227/ఆ/1/1/1/1/1/1/1/2 Extent (Ac. Gts) : 32.0600 Passbook No : T06040050388	28/06/2023	Houses/House Sites(Houses/House Sites) (EX) డాక్టర్ రీడ్డీస్ బయు సైన్సెస్ లిమిటెడ్ (DR REDDYS BIO SCIENCES LIMITED) (CL)	Transacted through DDMS Transaction No. : 2201079142 Original survey No - 227/ఆ/1/1/1/1/1/1/1 Original Extent (Ac. Gts) - 76.3600 Transacted Extent (Ac. Gts) - 32.0600 Market Value -	Tahsildar & Jt. Sub Registrar Office Name – Gandimaisamma Dundigal
2	Pattadar Name :Houses/House Sites Khata No : 30000101 Survey No : 227/ఆ/1/1/1/1/1/1/1 Extent (Ac. Gts) : 76.3600 Passbook No :	22/06/2023	Houses/House Sites(Houses/House Sites) (EX) డాక్టర్ రీడ్డీస్ బయు సైన్సెస్ లిమిటెడ్ (DR REDDYS BIO SCIENCES LIMITED) (CL)	Transacted through DDMS Transaction No. : 2201019203 Original survey No - 227/ఆ/1/1/1/1/1/1 Original Extent (Ac. Gts) - 83.3600 Transacted Extent (Ac. Gts) - 7.0000 Market Value -	Tahsildar & Jt. Sub Registrar Office Name – Gandimaisamma Dundigal
3	Pattadar Name :Houses/House Sites Khata No : 30000101 Survey No : 227/ఆ/1/1/1/1/1/1 Extent (Ac. Gts) : 83.3600 Passbook No :	22/06/2023	Houses/House Sites(Houses/House Sites) (EX) డాక్టర్ రీడ్డీస్ బయు సైన్సెస్ లిమిటెడ్ (DR REDDYS BIO SCIENCES LIMITED) (CL)	Transacted through DDMS Transaction No. : 2201079164 Original survey No - 227/ఆ/1/1/1/1/1 Original Extent (Ac. Gts) - 116.3500 Transacted Extent (Ac. Gts) - 32.3900 Market Value -	Tahsildar & Jt. Sub Registrar Office Name – Gandimaisamma Dundigal
4	Pattadar Name :Houses/House Sites Khata No : 30000101 Survey No : 227/ఆ/1/1/1/1/1 Extent (Ac. Gts) : 116.3500 Passbook No :	21/04/2023	Houses/House Sites(Houses/House Sites) (EX) సునీల్ గుప్త (SUNIL GUPTA) (CL)	Transacted through DDMS Transaction No. : 2300034347 Original survey No - 227/ఆ/1/1/1/1 Original Extent (Ac. Gts) - 118.1000 Transacted Extent (Ac. Gts) - 1.1500 Market Value -	Tahsildar & Jt. Sub Registrar Office Name – Gandimaisamma Dundigal

2022 జూన్ నెలలో దుండిగల్ మండలంలో 227 ధరణి రిజిస్ట్రేషన్‌లు..



Registration & Stamps Department
Government of Telangana
STATEMENT OF ENCUMBRANCE ON PROPERTY

227లోని ప్రభుత్వ భూమిని సబ్ రిజిస్టార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌లు..



GOVERNMENT OF TELANGANA
(REVENUE DEPARTMENT)

Office of the Tahsil,
Gandimaisamma-Dundigal Mandal.

Dated:07.05.2024.

No.B/528/2024

NOTICE UNDER SECTION 7 OF
A.P. LAND ENCROACHMENT ACT III OF 1905

To
Kum. Gaddam Sahiti Reddy D/o. G.Surender Reddy

Whereas you are reported to be un-authorized occupation of the land specified in the scheduled below, which is the property of Government. You are hereby given notice that if you desire so you may, before ~~okhu~~ show cause either in person or in writing before me/the Collector why you should not addition to the full assessment on the land under section (3) (1) of the Act to the rate prescribed by or under section 3 (ii) of the act to charged a penalty for such occupation under section 5 of Act III of 1905 or and be subjected to eviction from the land and things deposited there on under section 6 of the said Act.

Name of Village	Sy. No. and Sub-Division	Description of land	Total extent Ac-gts.,	Encroached extent Ac-gts.,	Nature of Occupation
Bahadurpally	227	Poramboke	353-35	400 sq.yds (approx)	(01) Shed

In view of the above the Girdawar of this office are directed to service and to return the served copy.

Tahsildar,
Gandimaisamma-Dundigal Mandal.

జాగీర్‌ల భూములు ప్రభుత్వ భూములుగానే పరిగణిస్తారని, మియాపూర్ భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు తీర్పు కబ్జాదారులకు చెంపపెట్టుగా ఉందనే చెప్పాలి..! దీంతో బహుదూర్‌పల్లి సర్వే నెం.227లోని మొత్తం 353.35 ఎకరాలు కూడా జాగీర్ దారుల భూమిగానే ఉన్నట్టు సాయినాథ్ సొసైటీ సభ్యులు గ్రహించినట్టు సోషల్ మీడియాలో సభ్యుల మెస్సేజ్ వివరాలతో తేటతెల్లం అయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.. ఇక రెవెన్యూ అధికారులను భూ పరిరక్షకులుగా కాకుండా, భక్షకులుగా పేర్కొనడమే సరైనదిగా పలువురు విమర్శిస్తుండటం చర్చకు దారితీస్తుంది.. సాధారణంగా కాసులు కురిపించే కబ్జాదారులంటే, కిందిస్థాయి నుండి పైస్థాయి వరకు సహకరించడమే..ఒక్క బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిలోనే అనేక ఆధారాలు ఉన్నాయి.. 400 గజాల్లో సురేందర్ రెడ్డికి చెందిన అక్రమ షెడ్డుకు నోటీసులు ఇచ్చిన దుండిగల్-గండిమైసమ్మ మండలం తహశీల్దార్, రెండున్నర సంవత్సరాలుగా చర్యలకు దూరంగా ఉండటానికి, రూ.లక్షల్లో లంచాలు పుచ్చుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.. అందుకు బలమైన కారణం నేటికీ అక్రమ షెడ్డుపై చర్యలు తీసుకోకపోవడమే.. బహుదూర్‌పల్లి చౌరస్తా నుండి బౌరంపేట్ వెళ్ళే దారిలో గతంలో "కంటైనర్"లతో ఆక్రమణలను తొలగించిన రెవెన్యూ అధికారులు.. తాజాగా పదుల సంఖ్యలో అక్రమ కంటైనర్‌లతో ప్రభుత్వ భూములు ఆక్రమిస్తుంటే, తహశీల్దార్ రాజేశ్వర్ రెడ్డి, అర్ఐ రజనీకాంత్, ఆర్డీవో శ్యామ్‌ప్రకాశ్, దృష్టికి తీసుకెళ్లినా చర్యలు లేకపోవడంపై తీవ్ర ప్రశ్నలు తలెత్తుతున్నాయి.. సంబంధిత అధికారుల అందరికి తెలిసే ఈ ఆక్రమణల పర్వం కొనసాగుతోందా..? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి..

- 3 పేజి తరువాయి

ఒకప్పుడు జాగీర్దారుల అధీనంలో ఉన్న భూములు, 1949 తర్వాత కాలక్రమేణా ప్రభుత్వ భూములుగా మారాయని రెవెన్యూ రికార్డులు స్పష్టతను ఇస్తుండగా.. మియాపూర్ సర్వే నెంబర్ 100, 101లో 550 ఎకరాలు ఈ జాగీర్ భూములపై దశాబ్దాలుగా కొనసాగిన న్యాయపోరాటం.. చివరకు సుప్రీంకోర్టు తీర్పుతో కబ్జాదారులు అయోమయంలో పడ్డారు..ఆ భూముల హక్కుల వ్యవహారం వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే..! దీంతో ఇప్పుడు ఇదే అంశం మేడ్చల్ జిల్లా దుండిగల్-గండిమైసమ్మ మండలం, బహదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 సర్కారీ పోరంబోకు భూమి 353.35 ఎకరాలుగా పలుమార్లు నిర్ధారించిన సందర్భాలు ఉన్నాయి.. అందులో 227 ప్రభుత్వ భూమి కొంత ఆక్రమణలో ఉన్న ప్లాట్ యజమానుల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది.. మియాపూర్ గ్రామంలోని జాగీర్ భూములపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో జాగీర్దారుల హక్కులు, విక్రయాధికారాలపై వెలువడిన అంశాలు బహదూర్‌పల్లి భూముల భవితవ్యంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.. మియాపూర్‌తో పాటు బహదూర్‌పల్లి, కర్ణాటకలోని మరో రెండు గ్రామాల్లోనూ సంబంధిత జాగీర్దార్‌కు భూములు ఉన్నాయన్న ప్రస్తావనతో మెస్సేజ్‌లో పేర్కొనడం, ఈ వ్యవహారం మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది.. మరోవైపు 1950 నుంచి ఉన్న పహాణీ రికార్డుల్లో భూములు సర్కారీ, పోరంబోకుగా నమోదై ఉన్నప్పటికీ.. ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి ఎలా వెళ్లాయి..? కోర్టు ఖర్చుల పేరుతో ప్రభుత్వ భూములుగా ఎదుర్కొంటున్న భూములను విక్రయించి రిజిస్ట్రేషన్లు ఎలా చేయించారు..? సాయినాథ్ సొసైటీ అధ్యక్షుడి హోదాలో బొడ్డు రవిశంకర్ ప్రభుత్వ భూమిని 2024 జనవరి 8న దాదాపు 5 ప్లాట్‌లను రిజిస్ట్రేషన్ చేసినా, రెవెన్యూ యంత్రాంగం ఎందుకు స్పందించడం లేదు..? అంటూ స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.. ముఖ్యంగా మియాపూర్, బహదూర్‌పల్లి భూములకు సంబంధించి ఒకే జాగీర్దార్ కుటుంబంతో సంబంధం ఉన్నట్లు సాయినాథ్ సొసైటీ సభ్యుల్లో చర్చ మొదలైనట్లు ఆ మెస్సేజ్ తేటతెల్లం చేస్తోంది..

మియాపూర్ సర్వేనెం.100,101 భూములపై సుప్రీంకోర్టు తీర్పు..

మియాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్‌లు 100, 101లో ఉన్న 550 ఎకరాల భూములపై గతంలో కొనుగోలుదారుల, జాగీర్దార్ కుటుంబానికి చెందిన కొందరు వ్యక్తులు న్యాయస్థానాలను ఆశ్రయించినట్లు ప్లాట్ యజమానులు పేర్కొంటున్నారు.. ఈ వివాదం కింది కోర్టుల నుంచి ఉన్నత న్యాయస్థానాల వరకు కొనసాగి, చివరకు సుప్రీంకోర్టు విచారణకు చేరినట్లు వారి వాదన.. సుదీర్ఘకాలం కొనసాగిన ఈ న్యాయపోరాటానికి ఇటీవల వెలువడిన తీర్పుతో తెరపడిందని వారు చెబుతున్నారు.. మియాపూర్‌లోని జాగీర్ భూములకు సంబంధించి ప్రభుత్వ హక్కులే కీలకమని, జాగీర్దారుకు భూములను అనుభవించే హక్కు ఉన్నప్పటికీ విక్రయించే అధికారం లేదన్న అంశాన్ని సుప్రీంకోర్టు తీర్పులో స్పష్టం చేసినట్లు సాయినాథ్ సొసైటీ సభ్యులు అభిప్రాయాన్ని మెస్సేజ్‌లో తెలిపారు.. అదేవిధంగా సంబంధిత భూములకు సంబంధించిన పాత రెవెన్యూ రికార్డుల్లో 1950 నుంచి సర్కారీ, పోరంబోకు అని నమోదై ఉంటే వాటి ప్రభుత్వ భూముల స్వరూపాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని వారు పేర్కొంటున్నారు.. అయితే ఈ అంశాలన్నింటినీ సుప్రీంకోర్టు తీర్పులోని తుది ఉత్తర్వులు నిర్ధారిస్తున్నాయని గ్రహించినట్టు తెలుస్తోంది..

సుప్రీంకోర్టుకు వెళ్ళక పోవడమే మంచిది అయిందా..?

మియాపూర్ భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు వరకు న్యాయపోరాటం జరిగినప్పటికీ.. బహదూర్‌పల్లి భూముల విషయంలో మాత్రం ఎవరూ సుప్రీంకోర్టుకు వెళ్ళక పోవడమే ఒకవిధంగా మంచిదైందని సొసైటీ సభ్యుల్లో చర్చ జరుగుతోందట.. అయితే మియాపూర్ తీర్పులో సంబంధిత జాగీర్దార్‌కు బహదూర్‌పల్లిలోనూ భూములు ఉన్నట్లు ప్రస్తావన వచ్చిందని, వారు మెస్సేజ్‌లో ప్రస్తావించారు.. ఈ నేపథ్యంలో మియాపూర్ భూములపై వెలువడిన తీర్పులోని న్యాయసూత్రాలు, వాస్తవాలు బహదూర్‌పల్లి భూములకు ఎంతవరకు వర్తిస్తాయన్నది ఇప్పుడు కీలకంగా మారింది.. రెండు గ్రామాల్లోని భూముల సర్వే నంబర్లు, పాత పహాణీలు, జాగీర్ రికార్డులు, యాజమాన్య చరిత్ర ఒకే విధంగా ఉన్నాయా లేదా అన్నది న్యాయపరంగా పరిశీలించాల్సి ఉంటుంది..



బౌరంపేట్ వెళ్ళే దారిలో, 227లోనే కొత్తగా గుట్టపైన అక్రమంగా కంటైనర్..

1950 పహాణీల్లోనే సర్కారీ.. పోరంబోకుగా నమోదు..?

ఈ వ్యవహారంలో అత్యంత కీలకమైన అంశం పాత రెవెన్యూ రికార్డులు. 1950 నుంచి అందుబాటులో ఉన్న పహాణీల్లో సంబంధిత భూములు సర్కారీ, పోరంబోకుగా నమోదై ఉన్నట్లు ప్లాట్ యజమానులు గ్రహించారని అర్థమవుతుంది..? ఒకవేళ ఈ రికార్డులు నిజమని నిర్ధారణ అయితే.. ఆ తర్వాత ప్రైవేటు వ్యక్తుల పేర్లపై భూముల హక్కులు ఎలా నమోదయ్యాయి..? 1965లో 227 భూమిని రిజిస్ట్రేషన్‌లు చేశారు సరే, అంతకు ముందున్న మదర్ డాక్యుమెంట్ (లింక్ పత్రాలు)ఏది..? అన్న ప్రశ్నలు కీలకంగా లేవనెత్తుతోంది.. జాగీర్దారుల వారసత్వ హక్కుల పేరిట విక్రయాలు జరిగితే వాటికి చట్టపరమైన ఆధారం ఏమిటి..? అన్నది కీలకంగా మారింది..

'మన భూమి మనది కాదేమో..?: సొసైటీ సభ్యుల్లో కలవరం..?

మియాపూర్ ప్రభుత్వ భూముల తీర్పు నేపథ్యంలో బహదూర్‌పల్లి సర్వే నంబర్ 227 ప్రభుత్వ భూమిలోని సొసైటీ సభ్యులు, తమ భూముల భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొందని, తమకు భూములు విక్రయించిన వ్యక్తులకు అసలు విక్రయించే హక్కు లేదని కోర్టు తీర్పు ఇస్తే..! కొనుగోలు దారులుగా తమ పరిస్థితి ఏమిటన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. ఇప్పటికే పలువురు ప్లాట్ యజమానులు పెట్టుబడులు పెట్టి, రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని, ఈ నేపథ్యంలో.. 227 భూమి మనది కాదేమో, ఒకవేళ జాగీర్ దారుల భూమిగా తేలితే పరిస్థితి ఏమిటన్న అనుమానాలను వ్యక్త పరుస్తూ, సాయినాథ్ సొసైటీ సభ్యులు మెస్సేజ్ ఆందోళన కలిగిస్తుందని స్పష్టమవుతుంది..

మరోవైపు మేడ్చల్‌లో రిజిస్ట్రేషన్‌లు..

ఓవైపు ధరణి రిజిస్ట్రేషన్‌ల బాగోతం అలా ఉండగా.. మరోవైపు మేడ్చల్ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో, 227 ప్రభుత్వ భూమిలో, సాయినాథ్ సొసైటీ అధ్యక్షుడి హోదాతో బొడ్డు రవిశంకర్ 2024 జనవరి 8న చేసిన 5 అక్రమ రిజిస్ట్రేషన్‌లపై వార్తలు వచ్చినా రెవెన్యూ అధికారులు మౌనం వహించడం గమనార్హం.. ఇప్పటివరకు వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.. మరో హాస్యాస్పద విషయం ఏమిటంటే, సొసైటీకి చెందిన ప్లాట్లుగా, ఈ ప్రభుత్వ భూమి స్థలాన్ని 2021 జూన్ 30న వేలంపాటకు పత్రికా ప్రకటన ఇచ్చిన ఘనులు.. పెన్ పవర్ దినపత్రికలో వార్తా కథనంతో, వేలంపాట ప్రభుత్వ భూముల పరిరక్షణ బాధ్యత ఉన్న రెవెన్యూ అధికారులు ఈ వ్యవహారాన్ని ఎందుకు పట్టించుకోవడం లేదన్న ప్రశ్నలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ భూములుగా నిర్ధారించిన అధికారులు, సంబంధిత రికార్డులను పరిశీలించి చర్యలు చేపట్టాల్సిన రెవెన్యూ అధికారుల మౌనం వెనుక ఆంతర్యం..?

ఓవైపు 2022-23లో ధరణి రిజిస్ట్రేషన్‌లు..

బహుదూర్‌పల్లి సర్వే నెం.227 సర్కారీ పోరంబోకు భూమి 3535.35 ఎకరాల వ్యవహారం, దాదాపు 25 ఏళ్ళుగా హైకోర్టు పరిధిలో కేసు కొనసాగుతోంది.. 22-ఎ నిషేధిత జాబితాలోనూ ఉంది.. అయినప్పటికీ 2022- 2023లో అదే 227 మొత్తం ప్రభుత్వ భూమే అయినా..! దాదాపు 200 ఎకరాలు ధరణిలో ఇళ్ళ స్థలాలుగా నమోదు చేయించుకుని, ఉన్న భూమిని, గుంటల్లోకి వ్యవసాయ భూమిగా ధరణి రిజిస్ట్రేషన్‌లు ఏ ప్రాతిపదికన చేశారు..? రాష్ట్రం ప్రభుత్వం రూపొందించిన ధరణి చట్టంలో చేర్చిన "నోషనల్ ఖాతా" కేవలం పరిపాలన వ్యవహారాలకు మాత్రమే వినియోగించే "నోషనల్ ఖాతా" ఆధారంగా కలెక్టర్‌ల నేతృత్వంలో, తహశీల్దార్‌ల సహకారంతో చేసిన, అక్రమ ధరణి రిజిస్ట్రేషన్‌లు, పట్టా పాసు బుక్కులు, వెంటనే వ్యవసాయేతర భూమిగా, నాలా కన్వర్షన్‌లు ఎలా సాధ్యం..? అన్న విమర్శలు వినిపిస్తున్నాయి..

కోర్టు ఖర్చుల పేరుతో..? ప్రభుత్వ భూముల విక్రయాలు..?

ఇదిలా ఉంటే.. బహదూర్‌పల్లి సర్వే నంబర్ 227 భూముల విక్రయాల వ్యవహారంలో సాయినాథ్ సొసైటీ అధ్యక్షుడు బొడ్డు రవిశంకర్ చేసిన అక్రమ రిజిస్ట్రేషన్‌లపై తీవ్ర ఆరోపణలు తలెత్తుతున్నాయి.. ప్రభుత్వ భూమిగా వివాదంలో ఉన్న భూమిని కోర్టు ఖర్చుల పేరుతో విక్రయించి, 2024 జనవరి 8న పలువురికి రిజిస్ట్రేషన్లు చేయించినట్లు.. ఈసీలు చెబుతున్నాయి.. ప్రభుత్వ భూమిని విక్రయించే చట్టబద్ధమైన అధికారం సొసైటీ అధ్యక్షుడికి ఎవరిచ్చారు..? సర్కారీ పోరంబోకు భూమిగా పేర్కొన్న దుండిగల్ రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారు..? ప్రభుత్వ భూమిని గెలవడానికి, ప్రభుత్వ భూములు విక్రయిస్తుంటే రెవెన్యూ అధికారులు ముడుపులతో సరిపెడుతున్నారా..? అంటూ అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి..

ప్లాట్ ఓనర్లు ఏకతాటిపైకి రావాలని, మెస్సేజ్‌లో కీలక విజ్ఞప్తి.

మియాపూర్ భూములు 550 ఎకరాలు, ప్రభుత్వ భూములుగా తీర్పు వచ్చిన నేపథ్యంలో, బహదూర్‌పల్లి సర్వే నెంబర్ 227లో ఆక్రమణలో ఉన్న ప్లాట్ దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. అంతా ఒకే వేదికపైకి రావాలని మెస్సేజ్ ద్వారా సూచిస్తున్నారు.. విడివిడిగా ప్రయత్నాలు చేయడం కంటే అందరూ సమావేశమై భూముల హక్కులు, రెగ్యులరైజేషన్ అవకాశాలు, న్యాయపరమైన పోరాటం తదితర అంశాలపై సమష్టిగా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.. ప్రభుత్వం భూములను క్రమబద్ధీకరించాలంటే కేవలం వ్యక్తిగత విజ్ఞప్తులు సరిపోవని, విధానపరమైన నిర్ణయం, క్యాబినెట్ ఆమోదం, చట్టపరమైన పరిశీలన అనంతరం ప్రభుత్వ ఉత్తర్వులు (జీఓ) రావాల్సి ఉంటుందని వారు అభిప్రాయపడుతున్నారు.. ఇందుకోసం ప్లాట్ యజమానులందరూ ఒకే మాటపై నిలబడి, అవసరమైన న్యాయపరమైన, పరిపాలనా ప్రక్రియలకు సిద్ధంగా ఉండాలని కోరుతున్నారు.. అయితే ప్రభుత్వ భూముల రెగ్యులరైజేషన్ అనేది ఆటోమేటిక్ హక్కు కాదని, భూముల స్వరూపం, చట్టపరమైన పరిమితులు, ప్రభుత్వ విధానం, న్యాయస్థానాల ఉత్తర్వులను బట్టి మాత్రమే సాధ్యాసాధ్యాలు నిర్ణయించబడతాయని సొసైటీ సభ్యులు గుర్తించారు..



దుండిగల్ సర్వే నెంబర్ 453, 454 ప్రభుత్వ భూమిలో(ల్యాండ్ పూలింగ్) అక్రమ నిర్మాణం..



- అక్కడ 'యూసుఫ్'-ఇక్కడ 'అక్బరుద్దీన్' కబ్జాదారులు ఎవరైనా..? అధికారులు, ఉన్నతాధికారుల కనుసన్నల్లోనే అంటూ విమర్శలు..?
- దుండిగల్ రెవెన్యూ అధికారుల తీరుపై లేవనెత్తుతున్న ప్రశ్నలు..? పాత పట్టాల మాటున ప్రభుత్వ భూములు కబ్జా..?
- ఈ అక్రమ నిర్మాణాల దందాలో ధ్రానంగా 'అధికారులే కీలకపాత్ర' పోషిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..?
- రెవెన్యూ అధికారుల విధులు "రెవెన్యూ" సమకూర్చుకోవడానికే పరిమితమా..?
- సార్లను కలిసే కట్టుకుంటున్నారట.. అబ్బుర పరుస్తున్న సిబ్బంది సమాధానం..?
- అధికారులకు బంగారు బాతుగా మారిన కబ్జాదారుడు యూసుఫ్..? అంటూ లేనెత్తుతున్న ప్రశ్నలు..
- పత్రికల్లో వచ్చిన కథనాలకు ఆర్ఐ విజిట్ డ్రామా..? అయినా చర్యలు శూన్యం..? -ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లినా "నో-యాక్షన్..? 'తిలాపాపం తలాపిడికెడు'గా తయారైన సర్కార్ భూముల పరిస్థితి..
- చర్యలకు దూరం..! సెటిల్మెంట్లే లక్ష్యం అంటూ స్థానికుల వ్యంగ్యారోపణలు.. -ఉన్నతాధికారుల అండతోనే..! కాలం చెల్లిన పాతపట్టాల దందాకు శ్రీకారం..?
- పత్రికల్లో వార్తలు వచ్చినా పట్టించుకోమని, చర్యలు తీసుకునే ప్రసక్తే లేదని అంటున్నట్టు సమాచారం..?
- మామూళ్ళ పర్వానికి తెరలేపుతూ, అధికారులే చక్రం తిప్పుతున్నారా..? గాగిల్లాపూర్ సర్వే నెం.214లో..! దుండిగల్ సర్వే నెం.453, 454 ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు..
- దుండిగల్-గండిమైసమ్మ మండలం రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యమా..? ఏం చేసినా చెల్లుబాటు అవుతుందనా..?
- అక్టోబర్ 14న 'జిపివో' వీరేశం కళ్ళెదుటే అక్రమ నిర్మాణ పనుల వద్ద ప్రశ్నించిన స్థానికులు..
- ఓ అధికారితో ఒప్పందం తర్వాతే..! గాగిల్లాపూర్ 214 అక్రమ నిర్మాణాలకు అనుమతి ఇస్తున్నారట..?
- ప్రభుత్వ భూముల పరిరక్షణ.. అక్రమ నిర్మాణాల నియంత్రణ కోసమే 'జీపివో"ల నియామకం అన్నారు..
- భూదాన్ భూమిలో అక్రమ షెడ్లు.. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు.. ఇదేనా భూ పరిరక్షణ..?
- ఆర్ఐ రవికుమార్ కూల్చేసిన భారీ షెడ్డు మళ్ళీ ఎలా నిర్మించారు..? ప్రస్తుత కబ్జాలకు కూడా ముడుపులే కారణమా..?
- దుండిగల్ గ్రామం సర్వే నెం.453, 454 అసైన్డ్ భూములు "భూ సేకరణ"కు సమీక్షలు, సమావేశాలు..
- అసైనీ రైతులను తహశీల్దార్ ఆధ్వర్యంలోనే కష్టపడి ఒప్పించిన మల్కాజిగిరి ఆర్డీవో..
- 'భూ సేకరణ'ను నీరుగార్చే విధంగా భూ కబ్జాదారులను ప్రోత్సహిస్తున్న దుండిగల్ రెవెన్యూ అధికారులు..
- పల్లవి ఆశ్రమం వెనుక అక్రమ నిర్మాణంపై చర్యలేవి..?బేరం కుదుర్చుకుని కబ్జాలకు కమిట్మెంట్ ఇచ్చారా..?
- కూల్చాలా వద్దా అన్న సందిగ్ధంలో రెవెన్యూ అధికారులు, ల్యాండ్ పూలింగ్ దశలో ఉన్న స్థలంపై ఇంత నిర్లక్ష్యమా..?
- అక్రమార్జనే ధ్యేయంగా, జవాబుదారీ తనానికి చెక్..? ఇద్దరు ఆర్ఐలు, సహా తహశీల్దార్ ఫోన్లు ఎత్తరు, సమాదానం చెప్పరు..
- దుండిగల్-గండిమైసమ్మ మండలంలో రెవెన్యూ అధికారుల బరితెగింపు విధులపై విమర్శలు..

కరప్షన్ 'టీమ్' కనుసన్నల్లో..?
అక్రమ నిర్మాణాల పర్వం..!

- గాగిల్లాపూర్ భూదాన్ భూముల్లో అయినా..! 214 ప్రభుత్వ భూములైనా..!
- దుండిగల్‌లోనూ 'ల్యాండ్ పూలింగ్' చేపట్టిన స్థలాల్లో అక్రమ నిర్మాణాల పరంపర..?
- బెల్లంకొట్టిన రాయిలా,అలంకార ప్రాయంగా దుండిగల్ తహశీల్దార్, మౌనానికి సంకేతం..?
- చెప్పుకోవడానికో సాకులు (ఉదా:పాతపట్టాలు) ఉంటేచాలు.. అక్రమార్జనకు మార్గం సుగమం అయినట్టే..!



సర్వే నెంబర్.453, 454లో ల్యాండ్ పూలింగ్ సమావేశంలో ఆర్డీవో, తహశీల్దార్..

రెవెన్యూ అధికారుల విధుల ఉద్దేశం ఏమో తెలియదు కానీ..! అధికారుల బరితెగించి వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతుండగా..? ప్రభుత్వ భూముల పరిరక్షణ మాత్రం గాలికి వదిలేశారని తేటతెల్లం అవుతుంది.. దుండిగల్ గ్రామ సర్వే నెంబర్ 453, 454 ప్రభుత్వ భూమిలో, అధికార పార్టీ ముసుగులో, ఓ కబ్జాదారుడు నిర్మించిన అక్రమ నిర్మాణం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.. సంబంధిత స్థలాన్ని స్వయంగా తహశీల్దార్, ఓవైపు "భూ సేకరణకు" గ్రామ సభలు, అసైనీ రైతులతో సమావేశాలు నిర్వహించి, ఆర్డీవో సమక్షంలోనే రైతులను ఒప్పించి మరీ "ల్యాండ్ పూలింగ్" ప్రక్రియను వేగవంతం చేసిన అదే స్థలంలో..! అధికారుల అభమాన కబ్జాదారుడు నిర్మిస్తున్న అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోకపోవడంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.. మరోవైపు గాగిల్లాపూర్ సర్వే నెంబర్ 214 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాల దందా ఊపందుకుంది.. అక్రమ నిర్మాణ దారులు కూడా సార్లతో మాట్లాడుకున్నాకే పనులు చేస్తున్నారట..? ఈ వ్యవహారంలో ఆర్ఐ, జిపివో కీలకపాత్ర పోషిస్తున్నట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు.. కబ్జాదారులు చేపడుతున్న అక్రమ నిర్మాణాలు, జీపివో దగ్గరుండి కట్టిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. 2019-21లో ఇదే 214 ప్రభుత్వ భూమిలో కబ్జాదారులుగా తమపై కేసులు చేశారని, ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు పెట్టారని, ఇప్పటికీ కోర్టుకు తిరుగుతున్నామని అన్నారు.. మరి అదేచోట ఈ అక్రమ నిర్మాణాలు ఎలా నిర్మిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.. దుండిగల్, పెన్ పవర్, నవంబర్ 22:

మేడ్చల్ జిల్లా దుండిగల్-గండిమైసమ్మ మండలంలో,రెవెన్యూ అధికారుల విధుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. కులమే బలంగా ఉన్నతాధికారుల తీరు కొనసాగుతుండగా..? కింది స్థాయి అధికారులు బరితెగించి కబ్జాలకు సహకరిస్తున్నారనే ఆరోపణలకు, ఈ అక్రమ నిర్మాణాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి.. గతంలో విఆర్వోల వ్యవస్థనే లేకుండా ఇతర శాఖల్లో విలీనం చేసినప్పటికీ..! ప్రభుత్వ భూముల పరిరక్షణ, అక్రమ నిర్మాణాల నియంత్రణ పేరుతో 'జీపివో'లుగా విఆర్వోల రీ-ఎంట్రీపై, దుండిగల్ తహశీల్దార్ రాజేశ్వర్ రెడ్డి చాలా గొప్పగా చెప్పినప్పటికీ..! ఆచరణలో అందుకు భిన్నంగా జరుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.. అక్రమ నిర్మాణాల విషయాన్ని తహశీల్దార్, ఆర్ఐ దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోకుండా మౌనం వహించడంలో అర్థం..? దుండిగల్ మండలం గాగిల్లాపూర్ సర్వే నెంబర్ 214 ప్రభుత్వ భూమిలో గతనెల (అక్టోబర్) 14న పాత పట్టాల మాటున నిర్మిస్తున్న అక్రమ కట్టడాల వద్ద జిపివో వీరేశం ఉండటంపై అనుమానాలు వ్యక్తం చేశారు.. అందుకు బలం చేకూరే విధంగా, సంబంధిత అక్రమ నిర్మాణం, కమర్షియల్ షట్టర్లతో పూర్తి కావడం, స్థానికుల ఆరోపణలు నిజమేనని రుజువైంది.. మరో 4-5 ప్లాట్లలో నిర్మాణాలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్టు, ఈ మోత్తానికి బేరం కుదుర్చుకున్నట్టు సమాచారం..? మరోవైపు గాగిల్లాపూర్ సర్వే నెంబర్ 214 ప్రభుత్వ భూమిలో, కబ్జాల నియంత్రణకు, 2018-19 లోనే, అప్పటి తహశీల్దార్ మల్లయ్య కీలక నిర్ణయం తీసుకున్నారు.. దాదాపు ఏడెనిమిది సంవత్సరాల క్రితమే, తహశీల్దార్ మల్లయ్య ఆదేశాలతో, నాటి ఆర్ఐ రేణుక, సుమారు 11 రెవెన్యూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.. ఖాళీస్థలాలకు ముళ్ళకంచెతో ఫెన్సింగ్‌ను కూడా పెట్టారు.. ఈ ఫెన్సింగ్, హెచ్చరిక బోర్డులను ఫొటోలు, వీడియోలు తీయించి, భద్రపరిచినట్టు సమాచారం.. ప్రస్తుతం ఆ ముళ్ళ కంచెలు పోయాయి.. ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు కనిపించడం లేదు.. ప్రస్తుతం విధుల్లో ఉన్న తహశీల్దార్, ఆర్ఐ లకు, పాపం ఈ విషయం తెలియకనే, పాత పట్టాలు ఉన్నాయని ప్రశ్నించిన వారికి చెపుతున్నారా అనిపిస్తుంది..? కోట్లు విలువైన ప్రభుత్వ భూములు కబ్జాదారులకు కట్టబెట్టి పాత పట్టాల డ్రామాను రక్తికట్టిస్తున్నారని స్థానికులు వ్యంగ్యారోపణలు చేస్తున్నారు..

దుండిగల్ అసైన్డ్ భూమిలో అక్రమ నిర్మాణం..

ఓవైపు అసైనీ రైతుల నుండి భూ సేకరణకు గ్రామ సభలు, సమావేశాలు నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు.. చివరికి రైతులను ఒప్పించి ఓ నిర్ణయానికి వచ్చిన అదే భూమిలో, అక్రమ నిర్మాణాలు వెలుస్తుండటం అధికారుల వైఫల్యాన్ని వెక్కిరిస్తోంది.. ఈ అక్రమ నిర్మాణం వ్యవహారం సంబంధిత రెవెన్యూ అధికారుల అండతోనే జరుగుతుందనే విమర్శలు లేకపోలేదు.. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, దుండిగల్-గండిమైసమ్మ మండలంలో ప్రభుత్వ భూములకు నిజంగా భద్రత లేదని నిరూపిస్తున్నారు.. దుండిగల్ సర్వే నెంబర్ 453, 454 ప్రభుత్వ అసైన్డ్ భూమిలో ఓ కబ్జాదారుడు నిర్మించిన అక్రమ నిర్మాణంపై పర్యవేక్షణ లేకపోగా, పత్రికల్లో వార్తలు వచ్చినప్పటికీ సంబంధిత అధికారులు, దున్నపోతు మీద వర్షం పడిన చందంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు.. ఈ ప్రభుత్వ అసైన్డ్ భూమిని, భూ సేకరణలో భాగంగా దుండిగల్ గ్రామ అసైనీ రైతులతో పలుమార్లు సమావేశాలు, గ్రామసభలు నిర్వహించి ఒప్పించారు.. ఇదంతా స్థానిక తహశీల్దార్ రాజేశ్వర్ రెడ్డి, మల్కాజ్‌గిరి ఆర్డీవో శ్యామ్‌ప్రకాశ్ ఆధ్వర్యంలోనే "ల్యాండ్ పూలింగ్" సమావేశాలు నిర్వహించారు.. ఇపుడు అదే ప్రభుత్వ భూమిలో, దుండిగల్-గండిమైసమ్మ మండలం తహశీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే ఓ కబ్జాదారుడు అక్రమంగా రూము నిర్మించి, యధేచ్ఛగా చుట్టూ ప్రహరీగోడ నిర్మాణం చేపట్టడం అవినీతి అధికారుల తీరును బట్టబయలు చేస్తోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి..



గాగిల్లాపూర్ 214లో 'జిపివో' వీరేశం సాక్షిగా అక్రమ నిర్మాణం పనులు..

-నీతులు వల్లించే రెవెన్యూ అధికారులూ..! బహుదూర్‌పల్లి 227 ప్రభుత్వ పోరంబోకు భూమిలో 400 గజాల్లో నిర్మించిన "సురేందర్‌రెడ్డి" అక్రమ షెడ్డుకు 'నోటీసులు' జారీచేసి (2024 మే 7) దాదాపు రెండున్నర సంవత్సరాలు గడిచినా చర్యలేవి..? అమ్ముడు పోయారా..? అక్రమం సక్రమం అయిందా..? ఇదే బహుదూర్‌పల్లి విలేజ్‌లో సర్వే నెంబర్ 131 ప్రభుత్వ భూమిని ఆక్రమించి 2023లో సీసీరోడ్డు పనులు చేస్తుంటే అప్పటి తహశీల్దార్ చర్యలు చేపట్టి, హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.. ఇపుడు అదే భూమి పట్టాభూమిగా సీసీరోడ్డు నిర్మాణం పూర్తయింది.. ఇద్దరు తహశీల్దార్లలో ఎవరు అవినీతిపరులో మేడ్చల్ జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారులే తేల్చాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.. గాగిల్లాపూర్‌లో 2025లో కలెక్టర్ "డీ-నోటిఫికేషన్" చేసిన భూదాన్ భూమిలో, 2 భారీ అక్రమ షెడ్లు నిర్మిస్తే చర్యలు శూన్యం.. అదే భూదాన్ భూమిలో ఆర్ఐ రవికుమార్ కూల్చేసిన మరో భారీ అక్రమ షెడ్డును మళ్ళీ నిర్మాణం పూర్తి చేసినా చర్యలు నిల్.. ముడుపులు ముట్టాయా..? ప్రశ్నిస్తున్న ప్రజలు.. గాగిల్లాపూర్ 214లో, దుండిగల్ 453, 454 ప్రభుత్వ భూమిలోనూ తాజా అక్రమ నిర్మాణాలపై చర్యలు ఏవి..? వీటికి ఏం సాకులు చెపుతారు తహశీల్దార్ సార్..

అధికారుల అండతో పూర్తయిన, గాగిల్లాపూర్ అక్రమ నిర్మాణం..




కార్యక్రమంలో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా సత్కరించిన బ్రాహ్మణులు..

ఆత్మీయ సమ్మేళనం.. వనభోజనాల వేడుకలు..

- బ్రాహ్మణ ఐకమత్యానికి కార్తీక వనభోజనాలు వేదికగా మారిన వేళ..
- శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం..!
- సంఘ భవన నిర్మాణానికి సహకరిస్తాం: ఎమ్మెల్యే కేపీ వివేకానంద, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ హామీ..
- భూసేకరణకు అండగా ఉంటామన్న తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్..
- బ్రాహ్మణ సంక్షేమం, ఐకమత్యమే లక్ష్యంగా కార్తీక వనభోజనాలు..
- శివపార్వతుల కల్యాణం, చిన్నారుల నృత్యాలు.. భక్తి, సాంస్కృతిక సందడి..
- అతిథులు, దాతలు, సేవా ప్రముఖులకు ఘన సత్కారం. సంఘం సేవా కార్యక్రమాల విస్తరణకు సొంత భవనం..

కుత్బుల్లాపూర్, పెన్ పవర్, నవంబర్ 22:
బ్రాహ్మణ కుటుంబాల మధ్య ఐకమత్యం, ఆత్మీయ అనుబంధాలు, సంప్రదాయాల పరిరక్షణే లక్ష్యంగా శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వనభోజనాలు ఆద్యంతం సందడిగా సాగాయి. ప్రకృతి ఒడిలో కుటుంబ సభ్యుల సమక్షంలో భక్తి, సంప్రదాయం, సాంస్కృతిక కార్యక్రమాలు కలగలిసిన ఈ ఆత్మీయ సమ్మేళనం బ్రాహ్మణ కుటుంబాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చింది. సంఘం భవన నిర్మాణానికి అవసరమైన భూసేకరణలో సహకరిస్తామని ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హామీ ఇవ్వడం కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అపురూప కాలనీలోని ప్రశాంత వనము ఫారెస్ట్ బ్లాక్ పార్క్ వద్ద ఆదివారం సంఘ అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ అధ్యక్షతన కార్తీక వనభోజనాలు, ఆత్మీయ సమ్మేళనం-2026 నిర్వహించారు.. ముఖ్య అతిథిగా హాజరైన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ బ్రాహ్మణ సమాజ సంక్షేమానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని స్పష్టం చేశారు.. సంఘానికి సొంత భవనం ఏర్పాటు చేసుకునేందుకు అవసరమైన భూసేకరణ విషయంలో సహకరిస్తానని హామీ ఇచ్చారు.. సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్లు, పంచాంగాల పంపిణీ, ఆరోగ్య శిబిరాలు తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు..





ఘనంగా శివపార్వతుల కల్యాణం..

సంఘ అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ బ్రాహ్మణ సమాజ అభ్యున్నతి, సంక్షేమం, ఐకమత్యం కోసం ప్రతి ఒక్కరూ సంఘటితంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సామాజిక సేవా కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించేందుకు సంఘానికి సొంత భవనం అవసరమని పేర్కొన్నారు. భూసేకరణ కోసం సంఘం ప్రయత్నాలు కొనసాగిస్తోందని, ఈ లక్ష్య సాధనకు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, దాతలు, సంఘ సభ్యులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.. కార్యక్రమంలో భాగంగా శివపార్వతుల కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం చిన్నారులు దిత్య శృతి పాటిల్, మహతి, వరలక్ష్మి సాయి పుష్కల, పర్ణిక తదితరులు ప్రదర్శించిన సంప్రదాయ నృత్యాలు అలరించాయి. సుజాత ఆలపించిన భక్తి కీర్తనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆధ్యాత్మికతకు సాంస్కృతిక వైభవం తోడవడంతో కార్యక్రమ ప్రాంగణం సందడిగా మారింది.. ఈ సందర్భంగా సంఘానికి సహకరిస్తున్న దాతలు, ప్రముఖులు, అతిథులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.
టీవీఆర్ విద్యాసంస్థల అధినేత కోటిరెడ్డి, మోచర్ల రవిశంకర్, సీనియర్ జర్నలిస్ట్ సుధీర్ మంకాల, రత్నమాల--సుబ్బారావు, పరశురామ శర్మ దంపతులు తదితరులకు సన్మానం చేశారు. సంఘం ప్రధాన సలహాదారు సర్వేపల్లి రమేష్ కుమార్--లక్ష్మీకుమారి దంపతుల 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానందతో పాటు సంఘం ప్రతినిధులు వారిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు గద్దం రుచిత రాంబాబు, చక్రధారి శ్రీరామ శర్మ, గీత శ్రీధరాచార్యులు, హరి రాఘవేంద్ర, హైమ శివభాస్కర్, సంజీవరావు, అచ్యుతుని ఫణీంద్ర, సాయిరాం, మహిళా సభ్యులు లక్ష్మీకుమారి, శ్రావణి, సుందరి, మాధవి తదితరులు పాల్గొన్నారు.. కార్తీక వనభోజనాలు కేవలం విందు, వినోదాలకే పరిమితం కాకుండా బ్రాహ్మణ కుటుంబాల మధ్య పరస్పర పరిచయాలు, ఆత్మీయత, ఐకమత్యం, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు వేదికగా నిలిచాయి. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అతిథులు, దాతలు, మహిళలు, చిన్నారులు, సంఘ సభ్యులకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు



సంఘం భవనానికి సహకరిస్త: బసవరాజు శ్రీనివాస్..

తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ కార్తీక వనభోజనాలకు శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం చక్కటి నిర్వచనం ఇచ్చిందని ప్రశంసించారు. ప్రకృతి ఒడిలో కుటుంబ సమేతంగా నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు పరస్పర అనుబంధాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. సంఘం సొంత భవన నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.. కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం శుభపరిణామమన్నారు.మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ నాయకుడు సముద్రాల వేణుగోపాలచారి మాట్లాడుతూ బ్రాహ్మణుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహించి, వారికి ప్రయోజనాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సంఘం చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు..బ్రాహ్మిన్స్ ఆర్గనైజేషన్ ఫర్ సోషల్ సర్వీసెస్ (బాస్) చైర్మన్ జనగామ నాగరాజు, బడంగ్‌పేట--రంగారెడ్డి జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు మంగు రాఘవరావు, బోడుప్పల్ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు తదితర ప్రముఖులు పాల్గొని సంఘం నిర్వహిస్తున్న కార్యక్రమాలను అభినందించారు. బ్రాహ్మణ కుటుంబాలను ఒకచోట చేర్చి ఐకమత్యాన్ని పెంపొందించే ఇలాంటి సమ్మేళనాలు సమాజానికి ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు.. మేడ్చల్ జిల్లా ఫారెస్ట్ అధికారి వేణుమాధవ్, కొంపల్లి మున్సిపల్ కమిషనర్ లావణ్య మాట్లాడుతూ కుటుంబ సభ్యులు, సమాజ ప్రముఖులు ఒకచోట చేరి ఆత్మీయతను పంచుకునే ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు..





కమిటీ హాల్ ప్రారంభోత్సవంలో..!
ప్రొటోకాల్ రగడ..!



వివాదానికి కారణమైన శిలాపలకం..





కమ్యూనిటీ హాల్ వద్ద ఉద్రిక్తత..

- సూరారం శ్రీకృష్ణ నగర్‌లో 'బీఆర్ఎస్--కాంగ్రెస్' వర్గీయుల మధ్య తోపులాట..
- శిలాఫలకంపై సీఎం రేవంత్‌రెడ్డి, ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు పేర్లు లేవంటూ కాంగ్రెస్ శ్రేణుల ఆగ్రహం..
- 2020 నాటి శిలాపలకాన్ని తొలగించాలంటే ఏవిధంగా సమంజసం అంటున్న బీఆర్ఎస్ శ్రేణులు..
- పంచాయతీరాజ్ శాఖ నిధులతో చేపట్టిన కమిటీ హాల్ ప్రారంభోత్సవంలో నెలకొన్న వివాదం..
- శిలాఫలకంపై సీఎం, ఇన్‌చార్జి మంత్రి పేర్లు లేవంటూ కాంగ్రెస్ శ్రేణుల అభ్యంతరం..
- పాత ఫొటోలు, పాత శిలాఫలకాలతో ప్రారంభోత్సవాలు చేస్తున్నారంటూ కాంగ్రెస్ కార్యకర్తల ఆగ్రహం..
- బీఆర్ఎస్--కాంగ్రెస్ వర్గీయుల మధ్య వాగ్వాదంతో తోపులాట..
- రంగంలోకి దిగిన సూరారం పోలీసులు.. డీఈతో మాట్లాడి ఇరువర్గాలకు నచ్చజెప్పిన పోలీసులు..

కుత్బుల్లాపూర్, పెన్ పవర్, నవంబర్ 22: అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు రాజకీయ వివాదాలకు వేదికవుతున్నాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని సూరారం శ్రీకృష్ణ నగర్ కాలనీలో కమిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రొటోకాల్ వివాదంతో ఒక్కసారిగా ఉద్రిక్తతకు దారితీసింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గీయుల మధ్య మాటామాటా పెరిగి తోపులాటకు దారితీయడంతో కొద్దిసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ప్రస్తుత ప్రభుత్వ పెద్దల పేర్లు శిలాఫలకంపై ఎందుకు లేవన్న ప్రశ్నతో కాంగ్రెస్ కార్యకర్తలు కార్యక్రమాన్ని అడ్డుకోవడం వివాదాస్పదంగా మారింది..

పంచాయతీరాజ్ శాఖ నుంచి నిధులు తీసుకువచ్చి నిర్మించిన కమిటీ హాల్ ప్రారంభోత్సవానికి సంబంధించిన శిలాఫలకంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు పేర్లు లేకపోవడంపై కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. ప్రభుత్వ నిధులతో పనులు చేపట్టినప్పుడు ప్రభుత్వ నిబంధనలు, ప్రొటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులు, సంబంధిత ప్రభుత్వ పెద్దల పేర్లకు తగిన ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుందని కాంగ్రెస్ కార్యకర్తలు వాదించారు. అయితే గతంలో ఏర్పాటు చేసిన ఫొటోలు, పాత శిలాఫలకాల పేర్లతోనే ప్రస్తుత ప్రభుత్వ హయాంలో జరిగినట్లుగా ప్రారంభోత్సవాలు నిర్వహించడం ఏమిటని వారు నిలదీసినట్లు తెలిసింది. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గీయుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఇరువర్గాల మధ్య మాటల యుద్ధం ముదిరి తోపులాటకు దారితీసింది. కాంగ్రెస్ కార్యకర్తలు ప్రారంభోత్సవాన్ని అడ్డుకోవడంతో కార్యక్రమం కొంతసేపు నిలిచిపోయింది. దీంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. విషయం తెలుసుకున్న సూరారం పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇరువర్గాల వారిని చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. అనంతరం సంబంధిత డీఈతో ఫోన్‌లో మాట్లాడి వివాదానికి కారణమైన శిలాఫలకాల తొలగింపు అంశాన్ని ప్రస్తావించినట్లు సమాచారం. ఇరువర్గాలకు నచ్చజెప్పి అక్కడి నుంచి పంపించడంతో వివాదం తాత్కాలికంగా సద్దుమణిగింది.. అయితే ఈ ఘటనతో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల్లో ప్రొటోకాల్ పాటింపు, శిలాఫలకాల ఏర్పాటు, నిధుల కేటాయింపు వివరాలపై మరోసారి చర్చనీయాంశంగా మారింది.. ప్రభుత్వ మారినా పాత రాజకీయ ఆనవాయితీలే కొనసాగుతున్నాయా..? లేక ప్రస్తుత ప్రభుత్వ ప్రొటోకాల్‌ను ఉద్దేశపూర్వకంగా విస్మరించారా..? అన్న ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు ఈ వ్యవహారంపై స్పష్టతనివ్వాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



- కుత్బుల్లాపూర్ తహశీల్దార్ ఆదేశాలతో, అప్రమత్తమైన ఆర్ఐ ఖలీమ్, పోలీసులకు సమాచారం..
- మహాదేవపురంలో అనుమతులు లేకుండా బోరు వేస్తుండగా తహశీల్దార్‌కు సమాచారం..
- బోరు బండిని సీజ్ చేసిన పోలీసులు.. ఎమ్మార్వో కార్యాలయం ప్రాంగణంలో బోరు బండి..
- సోమవారం ప్లాటు యజమానులు, బోరు బండి నిర్వాహకులపై కేసులకు అవకాశం..!
- మహాదేవపూరంలో అనుమతులు లేకుండా బోరు తవ్వకానికి ప్రయత్నం..
- స్థానికుల ఫిర్యాదుతో స్పందించిన కుత్బుల్లాపూర్ తహశీల్దార్ భైరెడ్డి రాజేష్..
- ఆర్ఐ ఖలీమ్ సమాచారంతో రంగంలోకి దిగిన జగద్గిరిగుట్ట పోలీసులు..
- అనుమతులు లేకుండా బోర్లు వేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తహశీల్దార్ హెచ్చరిక..


మహదేవపురంలో బోరు వేస్తున్న దృశ్యం..



బోరు బండిని తహశీల్దార్ కార్యాలయానికి తరలిస్తున్న దృశ్యం..



కుత్బుల్లాపూర్ కార్యాలయం ఆవరణలో బోరు బండి..

అక్రమ 'బోర్‌వెల్'పై రెవెన్యూ కొరడా..!
బోరు బండి 'సీజ్'..!

ఓవైపు ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులు, మరోవైపు భూగర్భ జలమట్టాలు పడిపోయే ప్రమాదం.. ఈ నేపథ్యంలో నీటి వనరుల పరిరక్షణపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. వర్షాభావ పరిస్థితులు, నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని భూగర్భ జలాల సంరక్షణకు పలు నియంత్రణ చర్యలు చేపడుతున్న తరుణంలో, అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా బోర్‌వెల్‌లు వేస్తే ఉపేక్షించేది లేదని రెవెన్యూ యంత్రాంగం స్పష్టం చేస్తోంది. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ అక్రమంగా బోరు వేయడానికి ప్రయత్నించిన వారిపై అధికారులు తక్షణ చర్యలకు ఉపక్రమించారు.. కుత్బుల్లాపూర్, పెన్ పవర్, నవంబర్ 22:



కార్యాలయం ఆవరణలో బోరు బండి.. వాచ్‌మెన్‌తో పోలీస్ కానిస్టేబుల్ మాట్లాడుతున్న దృశ్యం..

కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని మహాదేవపూరంలో ఆదివారం అనుమతులు లేకుండా బోరు వేస్తున్నారంటూ స్థానికులు చేసిన ఫిర్యాదుపై రెవెన్యూ అధికారులు స్పందించారు. జంగారెడ్డి, జనార్ధన్ (ప్లాటు యజమానులు), శ్రీనివాస్‌రెడ్డి (బోరు బండి యజమాని) కలిసి ఎలాంటి రెవెన్యూ అనుమతులు లేకుండానే బోర్‌వెల్ తవ్వకానికి ప్రయత్నిస్తున్నట్లు ఫిర్యాదు అందింది. ఈ విషయాన్ని కుత్బుల్లాపూర్ తహశీల్దార్ భైరెడ్డి రాజేష్ దృష్టికి స్థానికులు తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి స్థానిక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఖలీమ్‌కు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.. అయితే ఆదివారం సెలవు దినం కావడంతో రెవెన్యూ కార్యాలయ సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో, ఆర్ఐ ఖలీమ్ జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని పెట్రో మొబైల్ సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బోరు తవ్వకాన్ని అడ్డుకోవడంతో పాటు బోరు బండిని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం సీజ్ చేసిన బోరు బండిని కుత్బుల్లాపూర్ ఎంఆర్ఓ కార్యాలయంలో ఉంచినట్లు ఆర్ఐ ఖలీమ్ వెల్లడించారు.. సోమవారం తహశీల్దార్ నిర్ణయం మేరకు తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు.. అనుమతులు లేకుండా బోరు తవ్వకానికి ప్రయత్నించిన ప్లాటు యజమానులతో పాటు, నిబంధనలు ఉల్లంఘించి బోరు వేసేందుకు వచ్చిన బోరు బండి యజమానిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశమున్నట్లు తెలుస్తోంది..

బోర్‌వెల్ వాహన దారులకు తహశీల్దార్ హెచ్చరిక..

ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ మండల తహశీల్దార్ భైరెడ్డి రాజేష్ అక్రమ బోర్‌వెల్ నిర్వాహకులను తీవ్రంగా హెచ్చరించారు.. రెవెన్యూ శాఖ నుంచి అవసరమైన అనుమతులు పొందకుండా ఎవరైనా బోరు బావుల తవ్వకాలకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.. భూగర్భ జలాలు ప్రజల ఉమ్మడి సహజ వనరులని, వాటి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా ఆయన పేర్కొన్నారు.. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే పరిస్థితులు ఏర్పడితే భూగర్భ జలాలపై మరింత ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉంది. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో తాగునీటి అవసరాల కోసం బోరుబావులపై ఆధారపడుతున్న పరిస్థితుల్లో, అనుమతులు లేకుండా విచ్చలవిడిగా బోర్లు వేయడం భవిష్యత్తులో నీటి సంక్షోభానికి దారితీయవచ్చు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే వారిపై క్షేత్రస్థాయిలో నిఘా పెంచాల్సిన అవసరం ఉందని, మహాదేవపూరం ఘటనతో, అక్రమ బోర్‌వెల్ తవ్వకాలపై నిఘాను పెంచనున్నట్లు తహశీల్దార్ రాజేష్ తెలిపారు..

నాచారం సర్కిల్‌లో పుట్టగొడుగుల్లా

అక్రమ నిర్మాణాలు

అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్టేదీ..?



గొల్ల ముత్యాల బావి దగ్గర చేపడుతున్న భారీ అక్రమ నిర్మాణాలు

నోటీసులు ఇస్తే సరిపోతుందా?

నిర్మాణ నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు గుర్తిస్తే సంబంధిత అధికారులు చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కేవలం నోటీసులు జారీ చేసి నిర్మాణ పనులు కొనసాగేందుకు అవకాశం కల్పిస్తున్నారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నోటీసుల అనంతరం నిర్మాణ పనులు నిలిపివేశారా? అనుమతి పొందిన ప్లాన్ ప్రకారమే పనులు జరుగుతున్నాయా? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

కాప్రా, పెన్ పవర్ నవంబర్ 22:

ఉప్పల్ నియోజకవర్గం నాచారం సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల వ్యవహారం రోజురోజుకూ చర్చనీయాంశంగా మారుతోంది. భవన నిర్మాణ నిబంధనలు పాటించకుండా నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



గొల్ల ముత్యాల బావి సమీపంలోని రాఘవేంద్ర నగర్‌లో కొనసాగుతున్న బహుళ అంతస్తుల భవన నిర్మాణం ఇందుకు నిదర్శనంగా స్థానికులు ప్రస్తావిస్తున్నారు. భవనం చుట్టూ నిబంధనల ప్రకారం వదలాల్సిన సెట్‌బ్యాక్స్ ఉన్నాయా? నిర్మాణానికి సంబంధిత శాఖ అనుమతులు ఉన్నాయా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

నిర్మాణ స్థలంలో పనులు వేగంగా కొనసాగుతుండటంతో స్థానికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేసే సమయంలో నిబంధనలు పరిశీలించాల్సిన అధికారులు, నిర్మాణం జరుగుతున్న సమయంలో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత కూడా కలిగి ఉన్నారు. అయితే నిబంధనల ఉల్లంఘనలపై ఫిర్యాదులు వచ్చినప్పటికీ అధికారులు నోటీసులు జారీ చేయడంతోనే సరిపెడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

- **నోటీసులకే టౌన్ ప్లానింగ్ పరిమితమా**
- **రాఘవేంద్ర నగర్ లో సెట్‌బ్యాక్స్ లేకుండా భారీ బహుళ అంతస్తుల నిర్మాణం**
- **దుర్గానగర్ బఫర్ జోన్ లో అక్రమ నిర్మాణం**
- **ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం: పొన్నాల రాజు**

ఏసీపీ వివరణ కోసం ఎదురుచూపులు

రాఘవేంద్ర నగర్‌లో జరుగుతున్న ఈ నిర్మాణ వ్యవహారంపై టౌన్ ప్లానింగ్ ఏసీపీని పలుమార్లు వివరణ కోరినప్పటికీ స్పందన రాకపోవడం గమనార్హం. నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, సెట్‌బ్యాక్స్ నిబంధనలు, ఇప్పటివరకు జారీ చేసిన నోటీసులు, తీసుకున్న చర్యల వివరాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది. అధికారుల మౌనం కారణంగా ప్రజల్లో పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి.



నాచారం దుర్గానగర్ బఫర్ జోన్ లో చేపడుతున్న అక్రమ నిర్మాణం

ఉన్నతాధికారులు స్పందించాలి: బి.ఆర్.ఎస్ నేత పొన్నాల రాజు

నాచారం సర్కిల్ పరిధిలో జరుగుతున్న నిర్మాణాలపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని బి ఆర్ ఎస్ నాయకుడు పొన్నలా రాజు గతంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోలేదని అన్నారు

రాఘవేంద్ర నగర్ నిర్మాణం, దుర్గానగర్ బఫర్ జోన్ బాయి బొందలో చేపడుతున్న అక్రమ నిర్మాణం లిఫ్ట్ ఏర్పాటు పై ఉన్నత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, అనుమతి పత్రాలు, నిర్మాణ ప్లాన్, వాస్తవ నిర్మాణ పరిస్థితులను పరిశీలించాలని ప్రజావాణి ఫిర్యాదులో పేర్కొన్నట్టు తెలిపారు. నిబంధనల ఉల్లంఘనలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసి ప్రజలకు భరోసా కల్పించాలని కోరుతున్నారు.

కార్తీకపౌర్ణమి: 365 వత్తులు ఏ సమయంలో వెలిగించాలి.. ఆ రోజు చేయాల్సిన పనులు ఇవే..!



హైదరాబాద్ పెన్ పవర్: కార్తీకమాసం కొనసాగుతుంది. ఈ నెల రోజులు చాలా పవిత్రమైనప్పటికి కార్తీక పౌర్ణమి రోజుకు (2026 నవంబర్? 24) చాలా పవిత్రమైనది. ఆ రోజును శివకేశవులను ఆరాధించేందుకు ఎంతో అనుకూలమైన రోజు. ఇంట్లో దీపారాధన.. శివాలయంలో 365 వత్తులు వెలిగించడం ఆనవాయితీగా వస్తుంది. కొంతమంది దీపదానం చేయడం వలన మోక్షం లభిస్తుందని పండితులు చెబుతున్నారు. ఈ ఏడాది (2026) కార్తీక పౌర్ణమి ఎప్పుడు.. ఏ సమయంలో దీపారాధన చేయాలి.. 365 వత్తులు వెలిగించేందుకు శుభముహూర్తం ఎప్పుడు.. ఇంకా ఆ రోజు ఎలాంటి పనులు చేయాలో ఈ స్టోరీలో తెలుసుకుందాం.. .!

కార్తీక మాసంలో వచ్చే అత్యంత పవిత్రమైన పర్వదినాల్లో కార్తీక పౌర్ణమి. ఇంట్లో దీపాలు వెలిగించడం నుంచి పవిత్ర స్నానాలు, ఆలయ దర్శనాలు, అన్నదానాలు చేయడం వరకు అనేక ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ముఖ్యంగా ఈ రోజున చేసే దీపదానం వల్ల పుణ్యఫలం లభిస్తుందని, దానధర్మాలతో జీవితంలో సుఖశాంతులు చేకూరుతాయని పండితులు చెబుతున్నారు. ఆ రోజున చేసే పూజ, దానం, దీపదానంకు 10 యజ్ఞాలు చేసినంత ఫలితం వస్తుందని పండితులు చెబుతున్నారు.

కార్తీక పౌర్ణమి 2026 తిథి, పూజా సమయాలు

పౌర్ణమి తిథి ప్రారంభం : నవంబర్ 23 రాత్రి 11:42 గంటలకు
పౌర్ణమి తిథి ముగింపు: నవంబర్ 24 రాత్రి 8:23 గంటల వరకు
పౌర్ణమి బ్రహ్మముహూర్తం : నవంబర్ 24 ఉదయం 5:03 నుంచి 5:57 గంటల వరకు
పౌర్ణమి రోజు చంద్రోదయం: సాయంత్రం 5:01 గంటలకు

వత్తులు వెలిగించేటప్పుడు తూర్పు లేదా ఉత్తరం వైపు తిరిగి వెలిగించండి. దక్షిణం వైపు వెలిగించకూడదు.వెలిగించేటప్పుడు "ఓం నమః శివాయ" లేదా "ఓం నమో నారాయణాయ" అని 108 సార్లు జపం చేయాలి. ఆవు నెయ్యితో వెలిగిస్తే – లక్ష్మీ కటాక్షం...నువ్వుల నూనెతో వెలిగిస్తే – శని దోష నివారణ... కొబ్బరి నూనెతో వెలిగిస్తే – ఆరోగ్యం, శాంతి కలుగుతాయని పురాణాల ద్వారా తెలుస్తుంది.

కార్తీక పౌర్ణమి రోజు చేయాల్సిన పనులు

పవిత్ర స్నానం, సూర్యారాధన: కార్తీక పౌర్ణమి (నవంబర్? 24) ఉదయాన్నే నిద్రలేచి స్నానం చేయాలి. అవకాశం ఉంటే నదీస్నానం చేయాలి. లేదంటే ఇంట్లోనే ఆభావనతో చేయాలని పండితులు చెబుతున్నారు. స్నానం చేసేటప్పుడు చదవాల్సిన మంత్రం

గంగే చ యమునే చైవ గోదావరి సరస్వతి।
నర్మదే సింధు కావేరి జలే?స్మిన్ సన్నిధిం కురు

ఈ మంత్రం చదువుతూ చన్నీళ్లను స్నానం చేయాలి. అయితే సబ్బు ఉపయోగించకూడదు.

ఇంట్లోనే స్నానం చేసి సూర్య భగవానుడికి అర్ఘ్యం సమర్పించాలి. రాగి పాత్రలో నీటిని తీసుకుని ఎర్రటి పూలు, అక్షతలు కలిపి సూర్యుడికి సమర్పిస్తూ 'ఓం సూర్యాయ నమః' అని జపించాలి.

లక్ష్మీనారాయణులకు ప్రత్యేక పూజ: కార్తీక పౌర్ణమి రోజున గణపతి పూజతో పూజా కార్యక్రమాలను ప్రారంభించాలి. అనంతరం మహావిష్ణువుకు తులసి దళాలు, పండ్లు సమర్పించి, లక్ష్మీదేవికి పుష్పాలతో పూజ చేయాలి. ఇలా చేయడం వలన కుటుంబంలో ఆర్థిక స్థిరత్వం, పరస్పర ప్రేమ, ప్రశాంతత కలుగుతాయని పండితులు చెబుతున్నారు.

శివలింగానికి అభిషేకం: అదేరోజు త్రిపురారి పౌర్ణమి కావడంతో శివారాధనకు విశేష ప్రాధాన్యత ఉంటుంది. సమీపంలోని శివాలయానికి వెళ్లి శివలింగానికి జలాభిషేకం, పంచామృతాలతో అభిషేకం చేయాలి. రుద్రాభిషేకం తరువాత స్వామివారిని అలంకరించి బిల్వపత్రాలు సమర్పిస్తూ 'ఓం నమః శివాయ' మంత్రాన్ని జపించాలి.

అన్నదానం: కార్తీకపౌర్ణమి రోజు పేదలకు అన్నదానం చేయాలని పండితులు చెబుతున్నారు. ఈ రోజున పేదలకు భోజనం పెట్టడం, బియ్యం, పప్పులు, ఇతర నిత్యావసర వస్తువులు అందించడం మంచిది. చలికాలాన్ని దృష్టిలో పెట్టుకుని అవసరమైన వారికి దుస్తులు, దుప్పట్లు ఇవ్వడం వలన కష్టాలు తొలగుతాయి.

సాయంత్రం దీపదానం, గోసేవ: సూర్యాస్తమయ సమయంలో ఇంటి ప్రధాన ద్వారం దగ్గర .. తులసి కోట దగ్గన.. పూజా మందిరంలో దీపాలు వెలిగించాలి. నువ్వులనూనె లేదా ఆవు నేతితో దీపారాధన చేయాలి. అరటి దొప్పలో దీపాలు వెలిగించి నదుల్లో వదులుతారు. గోవులకు పచ్చిగడ్డిని ఇవ్వాలి. అనంతరం గోపూజ చేయాలి.

చాదర్‌ఘాట్ దగ్గర జవీ రేవంత్ కాన్వాయ్‌కు తప్పిన ప్రమాదం



హైదరాబాద్ పెన్ పవర్: సీఎం రేవంత్ రెడ్డి కాన్వాయ్?కు పెను ప్రమాదం తప్పింది. ఆదివారం (నవంబర్ 22) మధ్యాహ్నం మలక్ పేట్?లోని రేస్ కోర్స్ వెళ్తుండగా చాదర్ ఘాట్ దగ్గర సీఎం కాన్వాయ్?కు ఆవు ఎదురుగా వచ్చింది. అప్రమత్తమైన కాన్వాయ్ సిబ్బంది బ్రేక్ వేసి వాహనాలను స్లో చేశారు. వెంటనే అలర్ట్ అయిన ట్రాఫిక్ కానిస్టేబుల్ ఆవును అదుపు చేశాడు. అనంతరం సీఎం కాన్వాయ్ రేస్ కోర్స్?కు బయలుదేరింది. రేస్ క్లబ్‌లో జరగనున్న 'హైదరాబాద్ వింటర్ రేసెస్ 2026-27' నాలుగో రోజు గుర్రపు పందాలను సీఎం వీక్షించనున్నారు. సీఎం రేవంత్?తో పాటు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, రాజసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ తదితరులు ఉన్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో రేస్ క్లబ్ దగ్గర భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆలరించిన ప్రదర్శనలు



కాప్రా, పెన్ పవర్, నవంబర్ 22 :ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం ఎంఎన్ ఆర్ శిరీష శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. ఈ సందర్భంగా అనాధ నర్తన గణపతిమ్, మూషిక వాహన, అన్ని మంత్రాలూ, మధురానగరిలో, నీలమేఘ శరీర, విన్నపాలు, పుష్పాంజలి, జగడపు చనవుల, రామాయణ శబ్దం, త్రిశక్తి నృత్య రూపకం తదితర అంశాలను కళాకారులు వియన్నా, హాసిని, యోగ్య, తిన్య, శ్రీక్షిత, శ్రీనిధి, మోక్ష, మోక్షిత, రుషిక సాయి, హాన్విత, ప్రవస్తి, హేతాంశి, షణ్ముఖి, అనన్య తదితరులు ప్రదర్శించి మెప్పించారు. ఆదివారం సెలవు దినం కావడంతో సందర్శకుల నుంచి మంచి స్పందన వచ్చిందని నిర్వహకులు తెలిపారు.

బాల్యానికి భరోసా..ఆరోగ్యానికి రక్ష పల్స్ పోలియో:

కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.వి. కృష్ణ

శక్తి సాయి నగర్ కాలనీ కమిటీ హాల్‌లో చిన్నారులకు పోలియో చుక్కలు



కాప్రా,పెన్ పవర్ నవంబర్ 22: చిన్నారులను పోలియో మహమ్మారి నుంచి రక్షించి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని ఉప్పల్ నియోజకవర్గం శక్తి సాయి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వి.కృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం శక్తి సాయి నగర్ కాలనీ కమిటీ హాల్‌లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, ఫిరోజ్ ఖాన్, మనోహర్, విజయ రెడ్డి, రాంప్రసాద్ సింగ్, రవీందర్, సతీష్, నదీమ్, నరేష్ గౌడ్, యాకూబ్ పాషా, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలకు ఘనంగా శ్రీకారం

- **బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**
- **బెథెస్త స్వస్థత మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ.. అనంతరం రక్తదాన శిబిరం**





ఖమ్మం, పెన్ పవర్, నవంబర్ 22:ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 32వ వార్డులో బెథెస్త స్వస్థత మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలకు ఆదివారం ఘనంగా శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీకి విశేష స్పందన లభించింది. సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. మినిస్ట్రీస్ నుంచి ప్రారంభమైన ర్యాలీ ఖమ్మం నగరంలోని పలు ప్రధాన ప్రాంతాల మీదుగా సాగి తిరిగి ప్రారంభ స్థలానికి చేరుకుంది.అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి, క్రైస్తవ సంఘాల రాష్ట్ర నాయకుడు సింగం విల్సన్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. క్రిస్మస్ వేడుకల సందడి మధ్య రక్తదానం ద్వారా మానవతా సేవకు పెద్దపీట వేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్రదర్ మోషే సొలోమోన్, పల్లవి సొలోమోన్, 28వ వార్డు సీపీఐ కౌన్సిలర్ దండి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీఐ రక్షక్ సంస్థ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా
శ్రీవోజు వెంకటాచారి నియామకం

ప్రజా హక్కుల పరిరక్షణే లక్ష్యంగా పనిచేస్తా



కాప్రా, పెన్ పవర్, నవంబర్ 22: ప్రజల హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ పాలనలో పారదర్శకత, అవినీతి నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తున్న ఆర్టీఐ రక్షక్ సంస్థ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా మల్లాపూర్ ఫేజ్-2 జేఎన్ఎన్యూఆర్ఎం కాలనీకి చెందిన శ్రీవోజు వెంకటాచారి నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం సంస్థ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్టీఐ సతీష్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా వెంకటాచారి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని యువతకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు, నిధుల వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు తెలియజేసేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పాలనలో పారదర్శకత పెంపొందించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.

చిన్నారుల ఆరోగ్య భద్రతకు పల్స్ పోలియో చుక్కలు శ్రీరామరక్ష: రాగిరి మోహన్ రెడ్డి



కాప్రా, పెన్ పవర్, నవంబర్ 22: చిన్నారుల ఆరోగ్య భద్రతకు పల్స్ పోలియో చుక్కలు శ్రీరామరక్షగా నిలుస్తాయని బీజేపీ నాయకుడు భవానీ నగర్ కాలనీ అధ్యక్షుడు రాగిరి మోహన్ రెడ్డి అన్నారు. నాచారం డివిజన్ పరిధిలోని భవానీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాగిరి మోహన్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారులను పోలియో మహమ్మారి నుంచి కాపాడేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలోభవాని నగర్ కాలనీ కార్యదర్శి మధుసూదన్ రెడ్డి,ఆనంద్ కుమార్, శ్రీనివాస్, వీర ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: రామ్ ప్రదీప్ మునుగంటి



కాప్రా, పెన్ పవర్, నవంబర్ 22: చిన్నారులను పోలియో మహమ్మారి నుంచి రక్షించి, పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ హెచ్‌బీ కాలనీ డివిజన్ అధ్యక్షుడు రామ్ ప్రదీప్ మునుగంటి పిలుపునిచ్చారు.ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్ బస్తీ దవాఖానాలో చిన్నారికి ఆయన పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, తల్లిదండ్రులు ఈ విషయంలో నిర్లక్ష్యం చేయకుండా వైద్య సిబ్బందికి సహకరించాలని కోరారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరి: గద్ద క్రాంతి కుమార్



కాప్రా, పెన్ పవర్, నవంబర్ 22:

ఉప్పల్ నియోజకవర్గం నాచారం 21వ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు గద్ద క్రాంతి కిషోర్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కాంగ్రెస్ నాయకుడు బొల్లం నరేష్ కార్యక్రమంలో పాల్గొని తల్లిదండ్రులకు పల్స్ పోలియో ప్రాముఖ్యతను వివరించారు.ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, చిన్నారులను పోలియో మహమ్మారి నుంచి రక్షించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. చిన్నారుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ పార్వతితో పాటు స్థానికులు పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు





అశోక్ నగర్ ఎంపీపీ పాఠశాలలో చిన్నారులకు పోలియో చుక్కలు
అశా వర్కర్లతో కలిసి పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మొసలి శ్రీనివాస్ రెడ్డి విక్టరీ జోష్

కాప్రా, పెన్ పవర్, నవంబర్ 22: చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు, సంపూర్ణ ఆరోగ్యానికి పోలియో చుక్కలు ఎంతో కీలకమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మొసలి శ్రీనివాస్ రెడ్డి,విక్టరీ జోష్ అన్నారు. హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ ఎంపీపీ పాఠశాలలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన ఆశా వర్కర్లతో కలిసి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా మొసలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పోలియో ఒక ప్రమాదకరమైన వైరల్ వ్యాధి అని, ముఖ్యంగా ఐదేళ్లలోపు చిన్నారులపై తీవ్ర ప్రభావం చూపి శాశ్వత అంగవైకల్యానికి కారణమయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. పోలియోకు ప్రత్యేక చికిత్స లేనందున వ్యాధి రాకుండా నివారించడమే ఉత్తమ మార్గమన్నారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో ముప్పు నుంచి రక్షణ కల్పించవచ్చని పేర్కొన్నారు.పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా రెండు చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. సాధారణ టీకాలు తీసుకున్నప్పటికీ పల్స్ పోలియో కార్యక్రమంలో చుక్కలు వేయించడం మర్చిపోవద్దని కోరారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతరం సేవలందిస్తున్న ఆశా వర్కర్ల కృషిని ఈ సందర్భంగా అభినందించారు. ప్రతి చిన్నారికి ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించడమే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని కాంగ్రెస్ యువ నాయకుడు విక్టరీ జోష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

19 ఏళ్ల డిగ్రీ విద్యార్థి బలవన్మరణం.. ఖమ్మంలో విషాదం

కుటుంబంలో వరుస విషాదాలు.. తీవ్ర మనోవేదనలో యువకుడు



ఖమ్మం, పెన్ పవర్, నవంబర్ 22:

ఖమ్మం నగరంలోని శ్రీనగర్ ప్రాంతంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఏడో వార్డు పరిధిలో నివాసముంటున్న 19 ఏళ్ల డిగ్రీ విద్యార్థి దేవరకొండ విష్ణువర్ధనాచారి మృతి స్థానికంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది.గుడిమల్ల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వేణుగోపాలాచారి కుమారుడైన విష్ణువర్ధనాచారి ఖమ్మంలోని కవిత మెమోరియల్ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, చదువులో ఎదురవుతున్న ఇబ్బందులు, వ్యక్తిగత జీవితంలో ఎదురైన పరిస్థితులు అతడిని తీవ్ర మనోవేదనకు గురిచేశాయి.కుటుంబంలో వరుసగా చోటుచేసుకున్న మరణాలు, తండ్రి అనారోగ్య సమస్యలు సైతం అతడిని మానసికంగా కలచివేశాయని కుటుంబ సభ్యులు తెలిపారు.తండ్రికి జ్వరం రావడంతో తల్లిదండ్రులు ఆసుపత్రికి వెళ్లారు. వారు తిరిగి ఇంటికి చేరుకునేసరికి తలుపులు లోపలి నుంచి గడియపెట్టి ఉండటంతో ఎంత పిలిచినా స్పందన రాలేదు. దీంతో స్థానికుల సహాయంతో తలుపులు తెరిచి చూడగా కుమారుడు మృతిచెందిన విషయం వెలుగులోకి వచ్చింది. ఒక్కసారిగా కుప్పకూలిన తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఘటనకు గల కారణాలపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఖమ్మం రూరల్ సీఐ ముష్క రాజు తెలిపారు.

సత్యసాయి బాబా సందేశం ప్రతి ఒక్కరికీ ఆదర్శం

సేవా కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకం: సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్
పేద చిన్నారులకు స్వెటర్ల పంపిణీ



ఖమ్మం, పెన్ పవర్, నవంబర్ 22: శ్రీ సత్యసాయి బాబా ప్రపంచానికి అందించిన సేవా సందేశం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. శ్రీ సత్యసాయి బాబా 101వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం ఏదులాపురం స్టేజీ వద్ద శ్రీ సత్యసాయి సేవా సమితుల ఆధ్వర్యంలో పేద చిన్నారులకు స్వెటర్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దండి సురేష్ చిన్నారులకు స్వెటర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరినీ ప్రేమించండి, అందరికీ సేవ చేయండి అనే సత్యసాయి బాబా సందేశం మానవాళికి మార్గదర్శకమని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ ఉచిత విద్య, వైద్యం, తాగునీటి సదుపాయాలు కల్పించి బాబా అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

పేదలు, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలవడమే తమ లక్ష్యమని, సత్యసాయి బాబా ఆశయాలకు అనుగుణంగా సమాజ సేవకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. పేద చిన్నారులకు స్వెటర్లు పంపిణీ చేసేందుకు ఏదులాపురం ప్రాంతాన్ని ఎంపిక చేసుకున్న సేవా సమితి సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.చిన్నారులు కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, భవిష్యత్తులో సమాజానికి సేవ చేసే మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. డబ్బు సంపాదించేవారు ఎంతోమంది ఉన్నప్పటికీ, సమాజ సేవ కోసం ముందుకు వచ్చేవారు కొందరేనని అన్నారు. సేవాభావంతో పనిచేస్తున్న శ్రీ సత్యసాయి సేవా సమితి భవిష్యత్తులో

చేపట్టే కార్యక్రమాలకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ కౌన్సిలర్లు దండి శ్రీజాలోకేష్, దండి రంగారావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మెడకంటి చిన్న వెంకటరెడ్డి, జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగు దశాబ్దాల స్నేహానికి వేదికైన నూతన గృహప్రవేశ వేడుక

చిన్ననాటి మిత్రుల ఆత్మీయ కలయికతో సందడిగా మారిన శుభకార్యం



ఖమ్మం, పెన్ పవర్, నవంబర్ 22: నాలుగు దశాబ్దాల క్రితం చిగురించిన చిన్ననాటి స్నేహం.. కాలం మారినా, పరిస్థితులు మారినా చెక్కుచెదరని ఆత్మీయతకు నిదర్శనంగా నిలిచింది ఖమ్మం నగరంలోని జయనగర్ కాలనీలో జరిగిన నూతన గృహప్రవేశ వేడుక. గార్ల గ్రామానికి చెందిన కీర్తిశేషులు వడ్లమూడి హనుమంతరావు మూడవ కుమారుడు వడ్లమూడి నాగ (ఎక్స్ డిపార్ట్‌మెంట్), ఆయన సతీమణి జ్యోతి దంపతుల నూతన గృహప్రవేశ మహోత్సవం ఆదివారం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆత్మీయుల సమక్షంలో వైభవంగా జరిగింది.ఈ వేడుకకు గార్ల మండల సీపీఎం సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త కందునూరి ఈశ్వర్ లింగం, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత దంపతులు హాజరై నాగ--జ్యోతి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది నాలుగు దశాబ్దాల నాటి చిన్ననాటి స్నేహితుల ఆత్మీయ కలయిక. గార్లలో పదో తరగతి చదువుకున్న నాటి మిత్రులు నన్నేమియా, గంజి రవిశంకర్ తదితరులు కలుసుకుని పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడంతో వేడుక ప్రాంగణం ఆనందోత్సాహాలతో కళకళలాడింది. బంధుమిత్రులు, వివిధ శాఖల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.స్నేహానికి కాలపరిమితి లేదని, ఆత్మీయతకు దూరాలు అడ్డుకావని ఈ కలయిక మరోసారి చాటిచెప్పింది. నూతన గృహంలో నాగ--జ్యోతి దంపతులు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలతో కలకాలం వర్ధిల్లాలని పలువురు ఆకాంక్షించారు.ప్రత్యేకత: ఇందులో గృహప్రవేశం వార్తతో పాటు 40 ఏళ్ల స్నేహబంధాన్ని ప్రధాన హైలైట్‌గా చూపించాం. పేపర్లో ప్రచురించడానికి అనువుగా వార్తా శైలిలో రూపొందించాను.

పసిడి ఇంకా పతనమవుతుందా? పెరుగుతుందా?



పసిడి ధరలు పతనమవుతున్నాయి. వెండి ధరలు దిగి వస్తున్నాయి. అయితే ఈ పరిస్థితి ఎంతకాలం ఉంటుందో తెలియదు. ఎందుకంటే అది బంగారం. బంగారం, వెండి ధరలు వచ్చే నెల నుంచి పెరుగుతాయని కొందరు అంచనా వేస్తున్నారు. లేదు.. లేదు.. పది గ్రాముల బంగారం ధర లక్షకు దిగువకు చేరుతుందని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. ఇంతకంటే ధరలు భారీగా పతనమయ్యే అవకాశాలు మాత్రం లేవని మార్కెట్ నిపుణులు ఖచ్చితంగా చెబుతున్నారు. అందుకే కొనుగోలు చేయదలచుకున్న వారు, అవసరమైన వారు, వివాహాలకు సంబంధించి బంగారం, వెండి కొనుగోలు చేయాల్సిన వారు ఇప్పుడే కొనుగోలు చేయడం మంచిదని బిజినెస్ నిపుణులు చెబుతున్నారు. ఆలస్యం అమృతం విషం అన్న సామెతగా గుర్తుంచుకుని, గోల్డ్ ను సొంతం చేసుకునే వారికి ఇదే మంచి సమయమని కూడా చెబుతున్నారు.

తగ్గడానికి కారణాలివే...

బంగారం, వెండి ధరలు తగ్గడానికి అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల అంచనాలు, బలపడుతున్న డాలర్, పెరుగుతున్న బాండ్ ఈల్డ్ వంటివి ప్రధాన కారణాలుగా చెబుతున్నారు. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి అమెరికా ఫెడరల్ రిజర్వ్ డిసెంబర్‌లో మరోసారి వడ్డీ రేట్లు పెంచవచ్చనే సంకేతాలు బలపడ్డాయి. వడ్డీ రాని బంగారం, వెండిపై దీని ప్రభావం పడుతోంది.అమెరికా ట్రెజరీ బాండ్లపై రాబడులు పెరగడంతో ఇన్వెస్టర్లు బాండ్ల వైపు మొగ్గు చూపుతున్నారు. డాలర్ విలువ పెరగడం వల్ల ఇతర కరెన్సీలలో బంగారం, వెండి కొనుగోలు ఖరీదై డిమాండ్ తగ్గుతోంది. టెక్నాలజీ, ఏఐ సంబంధిత స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి కారణంగా ఇతర చోట్ల నష్టాలను భర్తీ చేయడానికి లేదా నగదు సమకూర్చుకోవడానికి కొందరు ఇన్వెస్టర్లు బంగారం, వెండిని అమ్ముతున్నారు. గత ర్యాలీల తర్వాత లాభాల స్వీకరణ జరగడం, అలాగే దేశీయంగా రూపాయి కదలికలు కూడా ధరల తగ్గుదలకు తోడవుతున్నాయి. సోలార్, సెమీకండక్టర్లు వంటి పారిశ్రామిక రంగాలతో సంబంధం ఉన్న వెండి, మార్కెట్ ఒత్తిళ్ల సమయంలో బంగారం కంటే వేగంగా పడిపోతోంది.

పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కానుండటంతో...

శుభకార్యాలు, పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడంతో కొనుగోళ్లు చాలా వరకూ పెరిగాయి. 1,15,000 రూపాయలకు పది గ్రాముల బంగారం లభిస్తుండటంతో పాటు అనేక ఆఫర్లు కూడా జ్యుయలరీ దుకాణాల యాజమాన్యం ప్రకటించడం వల్ల కూడా కొనుగోలుకు పసిడి ప్రియులు ఎగబడుతున్నారు. మరొకవైపు మదుపు చేసే వారి సంఖ్య క్రమంగా తగ్గుతుంది. నష్టాల బారిన పడిన వారు బంగారం, వెండిపై పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావడం లేదు. ఈరోజు దేశంలో బంగారం ధరలు తగ్గాయి. వెండి ధరలు తగ్గాయి. ఉదయం ఆరు గంటలకు హైదరాబాద్ బులియన్ మార్కెట్ లో నమోదయిన బంగారం, వెండి ధరలు ఇలా ఉన్నాయి. 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1,15,680 రూపాయలుగా నమోదయింది. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1,24,360 రూపాయలుగా కొనసాగుతుంది. కిలో వెండి ధర 1,75,000 రూపాయల వద్ద ట్రేడ్ అవుతుంది. మధ్యాహ్నానికి ధరల్లో మార్పులుండవచ్చు.

వానల్లేవ్.. చలి తీవ్రత పెరుగుతుందా? లేదా?



ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వాతావరణం ప్రాంతాన్ని బట్టి భిన్నంగా ఉండే అవకాశం ఉంది. కొన్ని చోట్ల వానలు పడతాయని, మరికొన్ని చోట్ల పొడి వాతావరణం నెలకొని ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. అక్వాన్ తుపాను ప్రభావం పూర్తిగా తొలిగిపోయిందని, అయితే రెండు తెలుగు రాష్ట్రాల్లో కొన్ని ప్రాంతాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు ఇచ్చిన నివేదికలు సూచిస్తున్నాయి. మరొకవైపు రెండు రాష్ట్రాల్లో చలి తీవ్రత పెరుగుతుందని కూడా చెప్పింది. ఇప్పటికే కొంత కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రానున్న కాలంలో మరింతగా ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతాల్లో పొగమంచు, చలి తీవ్రత ఎక్కువగా ఉంటుందని, దూర ప్రాంతం, ఘాట్ రోడ్డులలో ప్రయాణం చేసే వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కూడా వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

ఏపీలో నేడు పొడి వాతావరణం...

ఆంధ్రప్రదేశ్ లో నేడు పొడి వాతావరణం ఉంటుందని అమరావతి వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అక్కడక్కడ తేలికపాటి జల్లులు పడితే పడవచ్చని పేర్కొంది. నేడు ఆంధ్రప్రదేశ్ లో పాక్షికంగా మేఘావృతమై ఉండే అవకాశం ఉంది. గరిష్ట ఉష్ణోగ్రత 33 డిగ్రీలు నమోదవుతుందని, అదే సమయంలో కనిష్ట ఉష్ణోగ్రత సుమారు 22 డిగ్రీలు నమోదు కాచ్చు. ఉదయం పూట పొగమంచు దట్టంగా అలుముకుంటుంది. జాతీయ రహదారిపై ప్రయాణం చేసే వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. పొగమంచులో ప్రయాణాన్ని అవసరమైతే తప్ప చేయవద్దని కూడా సూచిస్తున్నారు. మరొకవైపు మత్స్యకారులకు ఎలాంటి నిషేధాజ్ఞలను వాతావరణ శాఖ ప్రకటించలేదు. మత్స్యకారులు సముద్రంలోకి చేపల వేటకు వెళ్లవచ్చు. అక్వాన్ తుపాను ఒడిశా వైపు తరలి వెళ్లడంతో వానలు కూడా మందగించాయని, ఇక క్రమంగా ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశముందని కూడా వాతావరణ శాఖ అంచనా వేసింది.

తెలంగాణలో భిన్న మైన వాతావరణం...

తెలంగాణలోనూ నేడు భిన్నమైన వాతావరణం నెలకొంటుందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. పలు చోట్ల చలిగాలుల తీవ్రత పెరుగుతుందని, కొన్ని చోట్ల ఉష్ణోగ్రతలు పెరుగుతాయని తెలిపింది. అక్వాన్ తుపాను ప్రభావంతో నిన్నటి వరకూ ఉన్న చలి తీవ్రత కొంత మేరకు తగ్గినా ఇంకా చలిగాలుల తీవ్రత కొనసాగుతుందని, ఉదయం, రాత్రి వేళల్లో చలి ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. తెలంగాణలో నేడు గరిష్ట ఉష్ణోగ్రత సుమారు 32 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రత సుమారు18 డిగ్రీల వద్ద ఉండే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. తెలంగాణలో చలి తీవ్రత కొనసాగుతుంది.

ఈ సీజన్‌లో తొలిసారిగా సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు ఉష్ణోగ్రతలు నమోదయినట్లు కూడా వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. సంగారెడ్డి జిల్లా సత్వార్‌లో 9.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కోహీర్‌లో 9.7, న్యాల్‌కల్, ఝరాసంగంలో 10 డిగ్రీలు, కామారెడ్డి జిల్లా డొంగ్లిలో 10.5 డిగ్రీలు, వికారాబాద్ జిల్లా బషీరాబాద్, ధారూర్‌లో 11 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయినట్లు వాతావారణ శాఖ ప్రకటించింది.

దేశంలో పాల కొరతను తీర్చిన ఆపరేషన్ ఫ్లడ్.. భారత్‌ను అగ్రస్థానానికి చేర్చిన వర్గీస్ కురియన్!



ఆరోగ్యానికి ఆలంబన.. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఫ్లడ్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వెన్నెముక.. రైతన్న ఇంట సిరుల పంట.. అదే అమృతధార. మన సంస్కృతిలో పాలకు ప్రత్యేక స్థానం ఉంది. ఒకప్పుడు మిల్క్ కొరతతో ఇబ్బంది పడిన భారతదేశం, నేడు ప్రపంచంలోనే అత్యధికంగా పాలు ఉత్పత్తి చేసే దేశంగా టాప్?లో నిలిచిందంటే దాని వెనుక ఒక మహానీయుడి అవిశ్రాంత కృషి ఉంది. ఆయనే భారత శ్వేత విప్లవ పితామహుడు డాక్టర్ వర్గీస్ కురియన్. ఆయన జయంతిని పురస్కరించుకుని ఏటా నవంబర్ 26న 'జాతీయ పాల దినోత్సవం' జరుపుకుంటున్నాం.

'ఆపరేషన్ ఫ్లడ్'తో అద్భుతం

1970కి ముందు దేశంలో పాల ఉత్పత్తి అంతంతమాత్రంగానే ఉండేది. పాడి రైతులు దళారుల చేతిలో మోసపోయేవారు. ఈ దుస్థితిని మార్చేందుకు డాక్టర్ వర్గీస్ కురియన్ 'ఆపరేషన్ గుజరాత్‌లోని ఆనంద్ కేంద్రంగా ప్రారంభమైన 'అమూల్' సహకార నమూనాను దేశవ్యాప్తంగా విస్తరించారు. దీనివల్ల రైతులే స్వయంగా పాల సేకరణ, ప్రాసెసింగ్, మార్కెటింగ్ చేసుకునే స్థాయికి ఎదిగారు. ఫలితంగా పాలను దిగుమతి చేసుకునే స్థాయి నుంచి, ప్రపంచ పాల ఉత్పత్తిలో సుమారు 24 శాతం వాటాతో భారత్ అగ్రగామిగా నిలిచింది. అందుకే కురియన్‌ను దేశం 'మిల్క్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా కీర్తిస్తోంది.

అమృతతుల్యం.. సంపూర్ణ ఆహారం

చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ పాలు ఒక సంపూర్ణ ఆహారం. ఇందులో ఉండే కాల్షియం, విటమిన్-డి ఎముకలు, దంతాలను దృఢంగా ఉంచుతాయి. ప్రోటీన్లు కండరాల నిర్మాణానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి తోడ్పడతాయి. పొటాషియం గుండె ఆరోగ్యాన్ని కాపాడితే, విటమిన్ బీ12 నాడీ వ్యవస్థను చురుగ్గా ఉంచుతుంది.

మహిళా సాధికారతకు బాటలు

భారతదేశంలో పాడి పరిశ్రమ కేవలం పోషకాహారానికే పరిమితం కాలేదు. కోట్లాది మంది చిన్న, సన్నకారు రైతులకు ఇది ప్రధాన జీవనాధారం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పాడి పశువుల పెంపకంలో మహిళల పాత్ర కీలకం. వ్యవసాయం వర్షాలపై ఆధారపడి ఉన్నప్పటికీ, పాడి పరిశ్రమ రైతు కుటుంబాలకు ఏడాది పొడవునా నిలకడైన ఆదాయాన్ని అందిస్తూ మహిళలను ఆర్థిక స్వావలంబన వైపు నడిపిస్తోంది.

కల్తీపై ఉక్కుపాదం అవసరం

పాల ఉత్పత్తిలో మనం అగ్రస్థానంలో ఉన్నప్పటికీ, కల్తీ రూపంలో పొంచి ఉన్న ముప్పును అరికట్టాల్సిన అవసరం ఉంది. లాభాల కోసం కొందరు చేస్తున్న కల్తీ వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోంది. నాణ్యమైన, స్వచ్ఛమైన పాలు వినియోగదారులకు అందేలా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో దేశీయ గోజాతులను సంరక్షించుకుంటూ, ఆధునిక పశువైద్య సేవలు, శీతలీకరణ కేంద్రాలను (కోల్డ్? స్టోరేజీ) విస్తరిస్తే పాడి రంగం మరింత లాభసాటిగా మారుతుంది. డాక్టర్ వర్గీస్ కురియన్ కలలుగన్నట్లుగా ప్రతి పౌరుడికి స్వచ్ఛమైన పోషకాహారం అందాలి. ప్రతి పాడి రైతు ఇంట ఆనందం వెల్లివిరియాలి.

కార్తీక మాసం రెండో సోమవారం.. తిలదానం, దీప దానం చేస్తే జరిగేది ఇదే..!



కార్తీకమాసం కొనసాగుతుంది. శుక్లపక్షం ముగింపు దశకు వచ్చింది. రెండో సోమవారం.. పౌర్ణమి (నవంబర్ 23,24) వరుసగా వచ్చాయి. రెండోరోజు నదీస్నానం.. దీపం... తిలదానం చాలా విశిష్టత ఉందని పండితులు చెబుతున్నారు.

ప్రొడక్షన్ సేవలు పొందండి

కార్తీకమాసం రెండోసోమవారం (నవంబర్ 23) ఉపవాసం వుంటే సర్వశుభాలు చేకూరుతాయి. కార్తీక పురాణ పారాయణం.. చదవడం... వినడం వల్ల ఎంతో మేలు జరుగుతుంది. ఇలా చేయడం వలన పాపాలు పోవడమే కాకుండా.. పాపనాశం, మోక్ష ప్రాప్తి కలుగుతుందని పండితులు చెబుతున్నారు. కార్తీకమాసం రెండో సోమవారం చేసే జపాలు, దానాలు విశిష్ఠ ఫలితాలు కలుగుతాయి. ప్రదోషకాలంలో (సాయంత్రం) ఆలయంలో కాని .. తులసి కోట దగ్గర దీపాలు వెలిగించాలి.

కార్తీక రెండో సోమవారం ఏం చేయాలంటే..!

కార్తీక సోమవారం నాడు పగలంతా భోజనం చేయకుండా ఉపవాసం గడిపి సాయంత్రం వేళ శివాభిషేకం చేసి నక్షత్ర దర్శనం అయ్యాక తులసీ తీర్థాన్ని మాత్రమే సేవించడం ఉపవాసంగా చెప్తారు. మంత్రాలు, జపాలు కూడా తెలియని వాళ్లు నువ్వులు దానం చేసినా సరిపోతుంది. దీన్నే తిలదానం అంటారు.

సూర్యోదయానికి ముందే నిద్రలేచి శివాలయానికి వెళ్లి శివునికి అభిషేకం చేసి ఉపవాసం ఉండాలి. సాయంత్రం ప్రదోషకాల సమయంలో ఇంటిలోని పూజ గదిలో దీపారాధన చేసి నక్షత్ర దర్శనం తర్వాత శివాలయనికి వెళ్లి పరమేశ్వరున్ని దర్శించుకుని దేవాలయంలో దీపారాధన చేయాలి. ఓం నమఃశివాయ పంచాక్షరి మంత్రాన్ని పఠించాలి.ఆ తర్వాత భోజనం చేసి ఉపవాస దీక్షను విరమించాలి.

చోళుల కాలం నాటి నాణేలు, నిజాం కరెన్సీ ఎప్పుడైనా చూశారా ? హైదరాబాద్‌లో అరుదైన ఎగ్జిబిషన్!



ఒకప్పుడు చేతులు మారిన అణాలు, పైసలు.. రాజుల పాలనకు, ఆనాటి ఆర్థిక వ్యవస్థకు ఆనవాళ్లుగా నిలిచిన అరుదైన నాణేలు.. ఇప్పుడు చరిత్రకు సజీవ సాక్ష్యాలు. ఒక్కో నాణెం ఒక్కో కాలాన్ని, ఒక్కో రాజ్యాన్ని కండ్ల ముందుంచుతుంది. అలాంటి నాణేలు, పాత కరెన్సీ నోట్లు, స్టాంపుల ప్రపంచాన్ని ఒకే వేదికపైకి తెస్తోంది 'హైపెక్స్--2026'. ఈ నెల 20 నుంచి 22 వరకు సిటీలోని రెడ్‌హిల్స్‌లో ఈ ప్రదర్శన జరగనుంది. ముంబై, కోల్‌కతా, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, పాట్నా, లక్నో, జైపూర్, తిరువనంతపురం నుంచి సేకర్తలు తమ సేకరణలతో వస్తున్నారని హైదరాబాద్ ఫిలటెలిక్ అండ్ హాబీస్ సొసైటీ అధ్యక్షుడు సాగి శ్రీనివాసరాజు చెప్పారు. 35 కిలోల పురాతన తాళం కప్ప ఈసారి ప్రత్యేక ఆకర్షణ అని తెలిపారు.

రాజుల కాలం నుంచి నిజాం దాకా

చోళుల కాలం నాటి రాగి నాణేలు, బాబర్, అక్బర్, షాజహాన్ కాలం నాటి వెండి నాణేలు అప్పటి పాలనకు, వాణిజ్యానికి అద్దం పడతాయి. నిజాం కాలం నాటి హైదరాబాద్ కరెన్సీ 'ఉస్మానియా సిక్కా' మన సిటీ చరిత్రకు సాక్ష్యం. బ్రిటిష్ కాలం నాటి నోట్లు, స్వాతంత్రం తర్వాత 1960ల నాటి వంద రూపాయల నోట్లు, నెమలి, లేడి, బోటు బొమ్మలతో వచ్చిన పాత నోట్లు కాలంతో పాటు కరెన్సీ ఎలా మారిందో చెబుతాయి. 1982 ఏషియన్ గేమ్స్, సైన్స్ కాంగ్రెస్, బాలగంగాధర తిలక్ పేరిట వచ్చిన స్మారక నాణేలు ఆయా ఘట్టాలను గుర్తుచేస్తాయి. ఇలాంటి అరుదైన, తక్కువగా ముద్రించిన నాణేలకు సేకర్తల్లో రూ.10 వేల నుంచి రూ.20 వేల దాకా విలువ ఉందని, ఎన్టీఆర్ బొమ్మతో హైదరాబాద్ మింట్ ముద్రించిన రూ.100 వెండి నాణేనికి కూడా మంచి డిమాండ్ ఉందని సేకర్తలు చెబుతున్నారు.

64 ఏండ్ల సొసైటీ

పాత నాణేలు, స్టాంపుల సేకరణను హాబీగా చేసుకున్నవాళ్లతో 1962లో హైదరాబాద్ ఫిలటెలిక్ అండ్ హాబీస్ సొసైటీ ఏర్పాటైంది. ఇందులో 450 మంది సభ్యులు ఉన్నారు; ఏటా ఎగ్జిబిషన్ నిర్వహిస్తారు. వృత్తిరీత్యా బిల్డర్ అయిన తనకు చిన్ననాటి నుంచే పాత నాణేలు, స్టాంపుల సేకరణ హాబీ అని శ్రీనివాసరాజు చెప్పారు. సేకర్తలు ప్రతి నెలా రెండో ఆదివారం ఆబిడ్స్‌లోని యూనిటీ హౌస్‌లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు కలుస్తుంటారు. భావితరాలకు చరిత్రను చూపించేందుకే ఈ నాణేలను భద్రపరుస్తున్నామని సేకర్తలు అంటున్నారు.

జర జాగ్రత్త

పాత నాణేలు, నోట్లు కొంటామంటూ సోషల్ మీడియాలో సైబర్ నేరగాళ్లు మోసపూరిత ప్రకటనలు ఇస్తున్నారని, రిజిస్ట్రేషన్ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారని, వారి బారిన పడొద్దని లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన సేకర్త జీ గంగాధర్ హెచ్చరించారు.

జంక్ ఫుడ్ చూడగానే నోరూరుతోందా?



నేటి ఉరుకుల పరుగుల జీవితంలో రుచికరమైన జంక్ ఫుడ్ వైపు మనసు మళ్లడం చాలా సహజం. పిజ్జాలు, బర్గర్లు, సమోసాలు వంటివి చూసినప్పుడు మన మెదడులో కలిగే 'క్రేవింగ్స్' మనల్ని నియంత్రించుకోనివ్వవు. అయితే ఇవి కేవలం తాత్కాలిక రుచిని మాత్రమే ఇచ్చి.. దీర్ఘకాలంలో ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బులకు కారణమవుతాయి. జంక్ ఫుడ్ తినాలనే బలమైన కోరికను మొగ్గలోనే తుంచివేసి, ఆరోగ్యకరమైన లైఫ్ స్టైల్ అలవర్చుకోవ డానికిగల 7 ప్రభావవంతమైన చిట్కాలేంటో తెలుసుకుందాం. ఆఫీసు నుండి వస్తుంటే రోడ్డు పక్కన వేడివేడి సమోసాల వాసన మిమ్మల్ని లాగుతోందా? లేదా ఇంట్లో కూర్చున్నప్పుడు సడన్ గా పిజ్జా ఆర్డర్ చేయాలనిపిస్తోందా? నిజానికి ఇది మీకు ఆకలి వేయడం వల్ల వచ్చే కోరిక కాదు. మీ మెదడులో జరిగే కొన్ని రసాయన మార్పుల వల్ల కలిగే మాయాజాలం. ఈ క్రేవింగ్స్ లో చిక్కుకుంటే ఆరోగ్యం పాడవ్వడమే కాకుండా జేబు కూడా ఖాళీ అవుతుంది. మరి మనల్ని మనం నియంత్రించుకుంటూ, ఆ జంక్ ఫుడ్ ఆలోచనల నుండి ఎలా బయటపడాలి? మీ లైఫ్ స్టైల్ ను మార్చేసే ఆ 7 అద్భుతమైన చిట్కాలు. చాలా సార్లు మన శరీరం దాహాన్ని ఆకలిగా తప్పుగా అర్థం చేసుకుంటుంది. ఏదైనా జంక్ ఫుడ్ తినాలని అనిపించినప్పుడు వెంటనే ఒక గ్లాసు నీరు తాగండి. ఒక 15 నిమిషాలు ఆగి చూడండి. అప్పుడు ఆ కోరిక ఆటోమేటిక్ గా తగ్గిపోవడాన్ని మీరు గమనిస్తారు. ఆహారంలో ప్రోటీన్ ఎక్కువగా ఉంటే అది మీకు ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉన్న అనుభూతిని ఇస్తుంది. గుడ్లు, పప్పు ధాన్యాలు, పనీర్ లేదా నట్స్ తీసుకోవడం వల్ల మధ్యలో చిరుతిళ్లు తినాలనే కోరిక కలగదు. నిద్రలేమి వల్ల శరీరంలో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. నిద్ర సరిగ్గా లేనప్పుడు శరీరం శక్తి కోసం చక్కెర, పిండి పదార్థాలు ఎక్కువగా ఉండే జంక్ ఫుడ్ వైపు మొగ్గు చూపుతుంది. రోజుకు 7-8 గంటల గాఢ నిద్ర క్రేవింగ్స్‌ను అదుపులో ఉంచుతుంది. ఒత్తిడిలో ఉన్నప్పుడు శరీరం 'కార్టిసాల్' అనే హార్మోన్‌ను విడుదల చేస్తుంది. ఇది మనల్ని తీపి, నూనె పదార్థాలు తినేలా ప్రేరేపిస్తుంది. యోగా, ధ్యానం లేదా నచ్చిన పనిని చేయడం ద్వారా ఈ ఒత్తిడిని తగ్గించుకోవచ్చు.

బరువు తగ్గాలని భోజనం మానేయడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పడిపోయి విపరీతమైన ఆకలి పుడుతుంది. ఫలితంగా కళ్ల ముందు కనిపించిన జంక్ ఫుడ్‌ను ఆపలేనంతగా తినేస్తారు. కాబట్టి క్రమం తప్పకుండా ఆహారం తీసుకోవడం ముఖ్యం.చిప్స్‌కు బదులుగా నట్స్ (జీడిపప్పు, బాదం) లేదా వేయించిన శనగలు తీసుకోండి. తీపి తినాలనిపిస్తే చాక్లెట్లకు బదులుగా పండ్లు లేదా ఖర్జూరాలను ఎంచుకోండి. ఇలా చేయడం వల్ల రుచితో పాటు ఆరోగ్యం కూడా లభిస్తుంది. వంటగదిలో లేదా ఆఫీసు డెస్క్‌లో జంక్ ఫుడ్ నిల్వ ఉంచకండి. బయటకు వెళ్ళేటప్పుడు ఇంట్లోనే ఏదైనా తిని వెళ్లడం వల్ల బయటి తిండిపై ఆశ కలగదు. షాపింగ్ చేసేటప్పుడు ముందే లిస్ట్ రాసుకుని వెళ్లడం వల్ల అనవసరమైన చిరుతిళ్లు కొనకుండా ఉండవచ్చు.



ఆరోగ్యానికి మంచిదే కదా అని తినేస్తున్నారా.!

టమాటాలు నిత్యవసరమైనప్పటికీ, వాటి తొక్కపై పురుగుమందుల అవశేషాలు చేరే ప్రమాదం ఉంది. కేవలం నీటితో కడగడం సరిపోదు. ఉప్పునీటిలో 15-20 నిమిషాలు నానబెట్టి, బాగా రుద్దడం ద్వారా పురుగుల మందుల అవశేషాలను గణనీయంగా తగ్గించవచ్చు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. దాదాపు ప్రతి వంటింట్లోనూ టమాటాలను నిత్యం వాడతారు. అయితే, ఇటీవలి కాలంలో వ్యవసాయంలో పురుగుమందుల వాడకం పెరగడంతో, తొక్కతో తినే టమాటాలను సరిగ్గా శుభ్రం చేయడం అత్యవసరం. కేవలం నీటితో కడగడం వల్ల టమాటా తొక్కపై అంటుకున్న పురుగుమందుల అవశేషాలు పూర్తిగా తొలగిపోవు. టమాటా తొక్క సన్నగా, సున్నితంగా ఉండటం వల్ల రసాయనాలు సులభంగా అంటుకుంటాయి. ఈ రసాయన అవశేషాలను తగ్గించడానికి ఒక పద్ధతి ఉప్పునీటితో శుభ్రం చేయడం. టమాటాలను ఉప్పునీటిలో దాదాపు 15 నుండి 20 నిమిషాలు నానబెట్టాలి. ఉప్పులోని సహజ శుభ్రపరిచే లక్షణాలు పురుగుమందులను వదిలిస్తాయి. అనంతరం, శుభ్రమైన నీటితో కడిగి, చేతులతో సున్నితంగా రుద్దడం వల్ల మట్టి, దుమ్ము, బ్యాక్టీరియా తొలగిపోతాయి. టమాటాలను నిల్వ చేసిన తర్వాత లేదా ఉపయోగించే ముందు తప్పనిసరిగా కడగాలి. అయితే, వండడానికి ముందు టమాటాలను ఎక్కువసేపు నీటిలో నానబెట్టకూడదు, ఎందుకంటే ఇది వాటి ఆకృతిని ప్రభావితం చేయవచ్చు. టమాటాల్లో దెబ్బతిన్న భాగాలను ముందుగానే తొలగించడం మంచిది. ఒకవేళ మీరు పురుగుమందుల అవశేషాల గురించి మరింత ఆందోళన చెందుతుంటే, టమాటా తొక్క తీసి కూడా ఉపయోగించవచ్చు.

ఇది చర్మం నుండి ఉపరితల పురుగుమందుల అవశేషాలను చాలా వరకు తొలగించడానికి సహాయపడుతుంది. స్థానికంగా పండించిన టమాటాలు కొనుగోలు చేయడం ద్వారా పురుగుమందులకు గురయ్యే అవకాశాన్ని తగ్గించుకోవచ్చు. ఉప్పునీటి పద్ధతి ఉపరితల పురుగుమందులను మాత్రమే పురుగుమందులను తగ్గిస్తుందని గుర్తుంచుకోవాలి. టమాటాలను పండించే సమయంలో వాటిలోకి చొప్పించిన (సిస్టమిక్) రసాయనాలను ఈ పద్ధతి పూర్తిగా తొలగించదు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లలో భాగంగా, వంటింట్లో ఇలాంటి చిన్న చిన్న శుభ్రపరిచే చర్యలు మీ కుటుంబ ఆరోగ్యంపై పెద్ద ప్రయోజనాలను కలిగిస్తాయి. టమాటా తొక్కలను ఉప్పుతో సరిగ్గా శుభ్రం చేయడం పురుగుమందుల అవశేషాలను తగ్గించడానికి ఒక సులభమైన, ప్రభావవంతమైన పద్ధతి.

రోగనిరోధకత పెంచడంలో దీనికి సాటి లేదు



గ్రామీణ ప్రాంతాల్లో ప్రయాణించేటప్పుడు రోడ్డుకు ఇరువైపులా విస్తారంగా జీడి తోటలు కనిపిస్తుంటాయి. అయితే మన కళ్లు ఎప్పుడూ ఆ చెట్టు చివరన వేలాడే జీడి గింజల (జీడిపప్పు) మీదే ఉంటాయి. కానీ ఆ గింజకు ఆధారమైన రంగురంగుల జీడి పండును మాత్రం మనం పెద్దగా పట్టించుకోము. తోటల్లో రాలిపోయి, నేలపాలయ్యే ఆ పండులో ఎన్ని అద్భుత ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయో తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. కేవలం గింజ కోసం పండును పారేయడం ఎంత పెద్ద పొరపాటో తెలుసా? ఆ చెట్టు ఇచ్చే గింజను మనం వేల రూపాయలు పోసి కొంటాం. కానీ అదే చెట్టు ఇచ్చే పండును మాత్రం కనీసం ఉచితంగా ఇచ్చినా తీసుకోము. పల్లెటూళ్లలో వేల టన్నుల కొద్దీ ఈ పండ్లు నేల రాలి కుళ్లిపోతుంటాయి. తీపి, వగరు కలగలిసిన రుచితో ఉండే ఈ పండును కేవలం ఒక వ్యర్థంలా చూడటం మన అవగాహన లోపమే. నిజానికి పోషకాహార నిపుణులు దీనిని ఒక 'సూపర్ ఫుడ్'గా అభివర్ణిస్తున్నారు. మన శరీరానికి కావలసిన విటమిన్లు, ఖనిజాల గనిగా పిలిచే పండే జీడి మామిడి పండు.జీడి పండులో విటమిన్ సి అపారంగా ఉంటుంది. నిమ్మ, నారింజ వంటి పండ్ల కంటే కూడా ఇందులో విటమిన్ సి స్థాయిలు ఎక్కువగా ఉంటాయని పరిశోధనలు చెబుతున్నాయి. ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంచి జలుబు, దగ్గు, వైరల్ ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ కల్పిస్తుంది. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు ఈ పండును తీసుకోవడం వల్ల సీజనల్ వ్యాధుల బారి నుండి తప్పించుకోవచ్చు.నేటి కాలంలో మహిళలు, గర్భిణీలు ఎక్కువగా ఎదుర్కొనే సమస్య రక్తహీనత. జీడి పండులో ఐరన్, కాపర్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉండటం వల్ల రక్తంలో హిమోగ్లోబిన్ ఉత్పత్తి పెరుగుతుంది. సహజ సిద్ధంగా రక్తాన్ని వృద్ధి చేసే గుణం ఈ పండుకు ఉంది. రోజూ ఈ పండును ఆహారంలో భాగంగా తీసుకుంటే రక్తహీనత సమస్య చాలా వరకు తగ్గుముఖం పడుతుంది.జీడి మామిడిలో ఫైబర్ (పీచు పదార్థం) అధికంగా ఉంటుంది. ఇది పొట్ట పనితీరును మెరుగుపరిచి మలబద్ధకం, గ్యాస్, పొట్ట ఉబ్బరం వంటి సమస్యలను నివారిస్తుంది. తక్కువ క్యాలరీలు ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఒక అద్భుతమైన స్నాక్. ఇది తిన్న వెంటనే కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది, తద్వారా అనవసరమైన చిరుతిళ్లపై ఆశ కలగదు. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు శరీర కణాలను రక్షించి చర్మాన్ని కాంతివంతంగా మారుస్తాయి. ముఖంపై ముడతలు, గీతలు రాకుండా నివారిస్తాయి. అలాగే ఇందులోని పొటాషియం రక్తపోటును నియంత్రించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీడి పండు కొంచెం కషాయం లేదా వగరు రుచిగా అనిపించవచ్చు. కానీ దీనిని శుభ్రంగా కడిగి తీసుకోవడం వల్ల మన శరీరానికి అందే పోషకాలు అమూల్యం. కేవలం జీడిపప్పు కోసమే కాకుండా, ఆరోగ్యం కోసం ఈ అద్భుతమైన పండును కూడా ఆదరించండి. ప్రకృతి ఇచ్చిన ఈ సహజ ఔషధాన్ని ఇకపై నేలపాలు చేయకండి!

దోహాలో భారత్ ఎ, పాక్ ఎ జట్ల సమరం..

టాస్ సమయంలో గందరగోళం..

- దోహాలో ఏసీసీ పురుషుల ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టోర్నమెంట్
- భారత్ ఎ, పాక్ ఎ జట్ల మ్యాచ్
- టాస్ ఫలితం ప్రకటనలో మ్యాచ్ రిఫరీ పొరపాటు
- వెంటనే స్పందించి రిఫరీ దృష్టికి తీసుకెళ్లిన అబ్దుల్ సమద్
- టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పాకిస్థాన్ ఎ
- టాస్ ఫలితంపై సంతృప్తి వ్యక్తం చేసిన తిలక్ వర్మ



ఏసీసీ పురుషుల ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టోర్నమెంట్‌లో భాగంగా భారత్ ‘ఎ’, పాకిస్థాన్ ‘ఎ’ జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో టాస్ సందర్భంగా ఒక ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. దోహా వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్ ప్రారంభానికి ముందు టాస్ వేసిన సమయంలో మ్యాచ్ రిఫరీ చేసిన చిన్న పొరపాటు కాసేపు అయోమయానికి దారితీసింది.టాస్ సందర్భంగా మ్యాచ్ రిఫరీ ఫలితాన్ని తప్పుగా ప్రకటించాడు. అయితే అక్కడే ఉన్న పాకిస్థాన్ ‘ఎ’ జట్టు కెప్టెన్ అబ్దుల్ సమద్ ఈ విషయాన్ని వెంటనే గమనించాడు. అతడు ఏమాత్రం ఆలస్యం చేయకుండా నాణెం వద్దకు వెళ్లి పరిశీలించాడు. టాస్ నిర్ణయాన్ని మరోసారి సరిచూసుకోవాల్సిందిగా రిఫరీని కోరాడు. పాక్ సారథి విజ్ఞప్తితో రిఫరీ పరిస్థితిని పునఃపరిశీలించి, తన ప్రకటనను సరిదిద్దుకున్నాడు. దీంతో పాకిస్థాన్ ‘ఎ’ జట్టు టాస్ గెలిచినట్లు అధికారికంగా ధ్రువీకరించారు.

టాస్ గెలిచిన అనంతరం పాకిస్థాన్ ‘ఎ’ కెప్టెన్ అబ్దుల్ సమద్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. పిచ్ పొడిగా ఉందని, తొలుత బ్యాటింగ్ చేయడం ద్వారా తమ జట్టుకు మంచి ప్రయోజనం కలుగుతుందని అతడు పేర్కొన్నాడు. తమ జట్టు పూర్తి ఆత్మవిశ్వాసంతో ఉందని తెలిపాడు. మరోవైపు భారత్ ‘ఎ’ కెప్టెన్ తిలక్ వర్మ స్పందిస్తూ.. తాము కూడా టాస్ గెలిస్తే బ్యాటింగ్ చేయాలనే భావించామని, అయితే ప్రత్యర్థిని ముందుగా బ్యాటింగ్‌కు ఆహ్వానించడం పట్ల తమకు ఎలాంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశాడు.ఈ మ్యాచ్‌లో బరిలోకి దిగిన ఇరు జట్ల వివరాలను పరిశీలిస్తే.. తిలక్ వర్మ నేతృత్వంలోని భారత్ ‘ఎ’ జట్టులో అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, రింకూ సింగ్, హర్షిత్ రాణా వంటి కీలక ఆటగాళ్లు ఉన్నారు. అలాగే అబ్దుల్ సమద్ సారథ్యంలోని పాకిస్థాన్ ‘ఎ’ జట్టులో మాజ్ సదాకత్, రోహైల్ నజీర్, హసన్ నవాజ్ తదితరులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. టాస్ సమయంలో అబ్దుల్ సమద్ సమయస్ఫూర్తితో వ్యవహరించి రిఫరీ దృష్టికి తీసుకెళ్లడంతో మ్యాచ్ ఆరంభానికి ముందే సరైన నిర్ణయం ఖరారైంది.

వెల్లింగ్టన్‌లో పంత్ సెంచరీకి గవాస్కర్ స్టాండింగ్ ఒవేషన్..

న్యూజిలాండ్‌తో టెస్టులో రిషభ్ పంత్ తొమ్మిదో సెంచరీ
సిక్సర్‌తో శతకం పూర్తి.. స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చిన గవాస్కర్
సెనా దేశాల్లో సెంచరీ చేసిన తొలి ఆసియా వికెట్ కీపర్‌గా రికార్డు
అత్యధిక టెస్టు శతకాలు బాదిన కీపర్ల జాబితాలో మూడో స్థానం



టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ మరోసారి తనదైన శైలిలో చెలరేగిపోయాడు. న్యూజిలాండ్‌తో వెల్లింగ్టన్‌లో జరుగుతున్న టెస్టు మ్యాచ్ నాలుగో రోజు పంత్ అద్భుతమైన సెంచరీ సాధించాడు. ఇది అతనికి టెస్టుల్లో తొమ్మిదో శతకం. ఈ సెంచరీతో పంత్ పలు అరుదైన రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. ఇన్నింగ్స్‌లో భాగంగా గ్లెన్ ఫిలిప్స్ బౌలింగ్‌లో మిడ్-ఆఫ్ మీదుగా అద్భుతమైన సిక్సర్ బాది పంత్ తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు. ఆ సమయంలో కామెంటరీ బాక్సులో ఉన్న భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్, పంత్ షాట్‌కు ముగ్ధుడై తన సీటులో నుంచి లేచి నిలబడి చప్పట్లతో అభినందించాడు. ఇందుకు సంబంధించిన వీడియోను సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ పంచుకుంది.

అరుదైన రికార్డులు బద్దలు!

ఈ సెంచరీతో టెస్టుల్లో అత్యధిక శతకాలు సాధించిన వికెట్ కీపర్ల జాబితాలో పంత్ మూడో స్థానానికి ఎగబాకాడు. ఇంగ్లండ్‌కు చెందిన లెస్ అమెస్ (8 సెంచరీలు)ను అతను అధిగమించాడు. ఈ జాబితాలో ఆస్ట్రేలియా దిగ్గజం ఆడమ్ గిల్‌క్రిస్ట్ (17), జింబాబ్వే ఆటగాడు ఆండీ ఫ్లవర్ (12) మాత్రమే పంత్ కన్నా ముందున్నారు.

అంతేకాకుండా ‘సెనా’ దేశాలైన దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా నాలుగింటిలోనూ టెస్టు సెంచరీ చేసిన తొలి ఆసియా వికెట్ కీపర్‌గా పంత్ చరిత్ర సృష్టించాడు. ప్రపంచవ్యాప్తంగా ఈ ఘనత సాధించిన మూడో వికెట్ కీపర్ కావడం విశేషం. ఈ మ్యాచ్‌లో పంత్ చేసిన శతకం, న్యూజిలాండ్‌పై భారత్ పట్టును మరింత బిగించేందుకు దోహదపడింది.

4 బంతుల్లో 4 వికెట్లు.. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో జంషెడ్ ఆలం సంచలనం



సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ ఎలైట్ 2026 టోర్నీలో క్రికెట్ అభిమానులు ఊపిరి బిగబట్టే అద్భుతం చోటు చేసుకుంది. సౌరాష్ట్రతో జరిగిన కీలక పోరులో రైల్వేస్ యువ పేసర్ జంషెడ్ ఆలం బంతితో నిప్పులు చెరుగుతూ వరుసగా 4 బంతుల్లో 4 వికెట్లు పడగొట్టి సంచలనం సృష్టించాడు. మ్యాచ్‌లో మొత్తంగా 38 పరుగులు ఇచ్చి 5 వికెట్లు కూల్చిన ఈ 23 ఏళ్ల పేసర్, సౌరాష్ట్రను 153/8 స్కోరుకే కట్టడి చేసి రైల్వేస్‌కు 29 పరుగుల ఉత్కంఠ విజయాన్ని అందించాడు.

నాలుగు బంతుల్లో నలుగురు ఔట్:

రైల్వేస్ నిర్దేశించిన 183 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన సౌరాష్ట్రకు ఇన్నింగ్స్ నాలుగో ఓవర్లోనే జంషెడ్ ఆలం కోలుకోలేని దెబ్బ కొట్టాడు.

వరుసగా 4 వికెట్లు: ఆ ఓవర్లో ముందుగా హార్విక్ దేశాయ్‌ను పెవిలియన్‌కు పంపిన ఆలం, ఆ తర్వాతి మూడు బంతుల్లో వరుసగా ప్రేరక్ మాంకడ్, రుచిత్ అహిర్, సమర్ గజ్జర్లను ఔట్ చేసి అరుదైన డబుల్ హ్యాట్రిక్ పూర్తి చేశాడు.

మిథున్, నల్కండే సరసన రికార్డు: సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ చరిత్రలో వరుసగా నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు తీసిన మూడో బౌలర్ గా జంషెడ్ ఆలం చరిత్ర సృష్టించాడు. గతంలో అభిమన్యు మిథున్, దర్శన్ నల్కండే మాత్రమే ఈ అరుదైన ఘనత సాధించారు.

ఆకట్టుకున్న ఖ-19 ఆసియా కప్ హీరో:

ఈ మ్యాచ్‌లో సౌరాష్ట్ర ఓటమి పాలైనప్పటికీ, అండర్-19 ఆసియా కప్ 2026 ఫైనల్లో పాకిస్థాన్‌పై భారత్ విజయంలో కీలక పాత్ర పోషించిన మొహిత్ ఉల్వా) తన ఆల్‌రౌండ్ ప్రతిభతో ఆకట్టుకున్నాడు. తొలుత బౌలింగ్‌లో 4 ఓవర్లలో 38 పరుగులిచ్చి 2 వికెట్లు తీసిన మొహిత్, లక్ష్య ఛేదనలోనూ కేవలం 15 బంతుల్లో 22 రన్స్ చేసి జట్టును గెలిపించేందుకు పోరాడాడు. కానీ, జంషెడ్ ఆలం ఐదు వికెట్ల ధాటికి సౌరాష్ట్ర 153/8 స్కోరుకే పరిమితం కావడంతో మొహిత్ పోరాటం వృథా అయింది.

హనుమాన్-2.. తేలిగ్గా తీసుకోలేం

2024 సంక్రాంతికి రిలీజైన ‘హనుమాన్’ సినిమా ఎంతటి సంచలనం రేపిందో తెలిసిందే. పోటీలో ‘గుంటూరు కారం’ లాంటి పెద్ద సినిమా ఉండగా.. స్టార్ కాస్ట్ లేని ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర ప్రభంజనం సృష్టించింది. తెలుగులోనే కాక ఇతర భాషల్లోనూ భారీ వసూళ్లు రాబట్టి పాన్ ఇండియా స్థాయిలో బ్లాక్ బస్టర్ అయింది. ఈ సినిమాకు కొనసాగింపుగా ‘జై హనుమాన్’ ఉంటుందని ఆ చిత్రం చివర్లో లీడ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆటోమేటిగ్గా ఈ సినిమాను ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్ బేనర్లోనే ప్రశాంత్ తీస్తాడని అంతా అనుకున్నారు. కానీ అనూహ్యంగా ఆ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ బేనర్లో చేయడానికి రెడీ అయిపోయాడు ప్రశాంత్. నిర్మాతలతో తనకు ఏం సమస్యో తెలియదు కానీ.. అతనో చిన్న దర్శకుడిగా ఉండగా నమ్మి స్టార్ కాస్టింగ్ లేకపోయినా మంచి క్వాలిటీతో సినిమాను ప్రొడ్యూస్ చేసిన నిర్మాతలను వదిలేశాడేంటి అనే ప్రశ్న తలెత్తింది. కానీ తెర వెనుక ఏం జరిగిందో తెలియదు కాబట్టి ప్రశాంత్‌ను కూడా తప్పుబట్టలేం. ఐతే ఈ విషయాన్ని ‘హనుమాన్’ ప్రొడ్యూసర్లు అంత తేలిగ్గా తీసుకోలేదని ఈ రోజే అర్థమైటంది. పంతం పట్టి తమ బేనర్లో ప్రత్యేకంగా ‘హనుమాన్’ సీక్వెల్‌ను అనౌన్స్ చేశారు. ఐతే ‘హనుమాన్’ సీక్వెల్ అంటే ప్రశాంత్ చేయడమే కరెక్ట్ అనే భావన ఉంటుంది ప్రేక్షకుల్లో. పైగా ‘కాంతార’ హీరో రిషబ్ శెట్టి అందులో లీడ్ రోల్ చేస్తుండడం, మైత్రి లాంటి పెద్ద సినిమా ప్రొడ్యూస్ చేస్తుండడంతో దానికి ఉన్న హైపే వేరు. ఈ నేపథ్యంలో ప్రొడ్యూసర్లు వేరుగా ‘హనుమాన్’ సీక్వెల్ అంటే ఆడియన్స్ లైట్ తీసుకుంటారనే భావిస్తాం. కానీ మెగా ఫ్యామిలీకి చెందిన పంజా వైష్ణవ్ తేజ్ ఇందులో హీరోగా నటిస్తున్నాడు. పైగా వైవిధ్యమైన సినిమాలకు పెట్టింది పేరైన వీఐ ఆనంద్ ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తున్నాడు. ప్రైమ్ షో వాళ్లు కూడా ఈ సినిమాను ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని భారీ బడ్జెట్ పెట్టడానికి రెడీ అయిపోయారు. కాబట్టి ఈ ప్రాజెక్టును తేలిగ్గా ఏమీ తీసుకోలేం. మొత్తానికి ‘హనుమాన్’కు ఒకే టైంలో రెండు సీక్వెల్స్ తెరకెక్కడం, రెండూ ఆసక్తి రేకెత్తిస్తుండడం విశేషంగానే చెప్పుకోవాలి.



లైమ్ గ్రీన్ దుస్తుల్లో ఆకట్టుకుంటున్న రాయ్ లక్ష్మి



అందమైన ఐవరీ రంగు చీరలో అద్భుతంగా కనిపిస్తున్న జాన్వీ కపూర్



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001
and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965